# ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

గురువారం, అక్టోబర్ 24, 2024 | సంపుటి - 20 | సంచిక 29 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.







## ప్రతిష్టకు భంగం కలిగించిన బండి సంజయ్

### లీగల్ నోటీసులు పంపించిన కెటిఆర్

హైదరాబాద్ : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీస్ పంపించారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు. బండి సంజయ్ కామెంట్స్ నిరాధారమైనవని, తనపై తప్పుడు ఆరోపణలని వెల్లడించారు. 2లో

# నీ తాటాకు చప్పుళ్లకు భయపడే వాళ్లం కాదు

### నోటీసులకు నోటీసులతోనే సమాధానం ఇస్తున్నా

### నువ్వెంత సుద్దపూసో ..ప్రజలకు తెలుసు

### కెటిఆర్ నోటీసులపై బండి సంజయ్ ఘాటు సమాధానం



లీగల్ నోటీసులతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పంపిన లీగల్ నోటీసులపై ఆయన స్పందించారు.

హైదరాబాద్ : నన్ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీసులు ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోంది. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. నాపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే. అందుకు బదులుగానే నేను మాట్లాడాను. ఆయన బాగోతం ప్రజలకు తెలుసు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చాను. లీగల్ నోటీసులకు నోటీసులతోనే బదులిస్తా. మేం చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులం. చట్టం, న్యాయం ప్రకారం ముందుకు వెళ్తాం అని అని బండి సంజయ్ పేర్కొన్నారు. తన పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కేంద్రమంత్రి బండిసంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసు పంపిన విషయం తెలిసిందే. 2లో

## కాళేశ్వరంపై కొనసాగిన విచారణ

### డ్యామ్ సేఫ్టీపై కమిషన్ ప్రశ్నల వర్షం

### కమిషన్ ముందుకు ఈఎన్‌సీ నాగేందర్



2లో

హైదరాబాద్ : కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ కొనసాగు తోంది. బుధవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ ఈఎన్‌సీ నాగేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేందర్‌పై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించింది.



# వయనాడ్ ప్రజలు నా కుటుంబ సభ్యులే

## వారికి సేవ చేసేందుకే ఇక్కడికి వచ్చా

### రాజకీయాల కోసం ఇక్కడి రాలేదు

### వయనాడ్ ర్యాలీలో ప్రియాంక వెల్లడి

### కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో నామినేషన దాఖలు

### తనలాగే చెల్లిని ఆదరించాలని రాహుల్ పిలుపు

### కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే, రేవంత్, భట్టి

తిరువనంతపురం :

తాను రాజకీయాల కోసం ఇక్కడకు రాలేదని, ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం వయనాడ్ వచ్చినట్లు తెలిపారు. రాజకీయానికంటే ఈ దేశం ముఖ్యమన్నారు. సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. తన సోదరుడు రాహుల్ గాంధీ దేశం మొత్తం తిరిగారని, ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు, వారి సమస్యలను తెలుసు కునేందుకు దేశ వ్యాప్తంగా పర్యటించినట్లు చెప్పారు. వయనాడ్ ప్రజలకు అండగా ఉండేందకు తాను ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. ఇక్కడి ప్రజలతో కలిసి పోరాడేందుకు, వారి సమస్యల పరిష్కారానికి వయనాడ్‌కు వచ్చినట్లు తెలిపారు. వయనాడ్ ప్రజల తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఇక్కడకు వచ్చానన్నారు. రాహుల్ మాట్లాడుతూ..తనకులాగే వయనాడ్ నుంచి తన సోదరి ప్రియాంకగాంధీని ఆశీర్వదించాలన్నారు. వయనాడ్ నుంచి అధికారికంగా ఒకరు పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తే.. మరొకరు అనధికారికంగా వయనాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తామన్నారు. మిగతా 2లో

వయనాడ్ ప్రజలు తన కుటుంబ సభ్యులతో సమానమని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. వయనాడ్ ఉప ఎన్నిక నేథ్యంలో ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రియాంక గాంధీ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు భారీ ర్యాలీ నిర్వహించిన ప్రియాంక గాంధీ, అనంతరం జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. తన కొత్త ప్రయాణాన్ని వయనాడ్‌లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

# ఉగ్రవాదంపై పోరుకు ప్రపంచం ఏకతాటిపై నిలవాలి

### ద్వంద్వ ప్రమాణాలు మంచివి కావు

### పరోక్షంగా చైనాను ఉద్దేశించి మోడీ వ్యాఖ్యలు



మాస్కో : ఉగ్రవాదంపై పోరుకు యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలవాలని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు నిచ్చారు. దీనిపై ద్వంద్వ ప్రమాణాలకు తావీయరాదని పరోక్షంగా చైనా తీరును ఎండగట్టారు. కజాన్‌లో జరుగు తున్న 16వ బ్రిక్స్ సదస్సు ముగి ంపు సమావేశంలో మోదీ మాట్లా డుతూ, ఉగ్రవాదం అనే తీవ్ర సమస్యను కలిసికట్టుగానే ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. అంశాల్లో ద్వంద్వ ప్రమాణాలు సరికాదన్నారు. ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సరఫరా చాలా తీవ్రమైన సమస్యలు. వీటిని చాలా సమర్థవంతంగా ఎదుర్కో వాలి. ఇందుకు అంతా కలిసికట్టుగా పనిచేయాలి' అని మోదీ సూచించారు. 2లో



# అంబుజాసిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఆందోళన

### ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తూ ప్రజల నిరసన

### ప్రజల ఆందోళనతో రామన్నపేటలో ఉద్రిక్తత

### బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

రామన్నపేట : పోలీసుల నిర్బంధాలను దాడుకు ప్లకార్డులు, నల్లజెండాలతో నిరసనకు దిగారు. పర్యావరణవేత్తల పేరుతో అంబుజాకు అనుకూలంగా మాట్లాడేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారిని తరిమి కొట్టారు. పరిశ్రమ పేరుతో తమ బతుకులను బుగ్గి చేస్తే సహించేది లేదని 2లో

యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేటలో తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నది. అదానీ అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకంగా స్థానికులు ఆందోళనకు దిగారు. సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలు అడ్డుకున్నారు.

# నాంపల్లి కోర్టుకు హాజరైన కెటిఆర్

### తన పరువ ప్రతిష్టలకు భంగం కలిగిందని వెల్లడి

### కొండా సురేఖ ఆరోపణలపై వాంఙ్మూలం



హైదరాబాద్ : పరువునష్టం దావా కేసులో మాజీ మంత్రి కేటీఆర్ నాంపల్లి కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. దాదాపు 20 నిమిషాల పాటు ఆయన స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డు చేసింది. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలతో తన పరువు ప్రతిష్టలు దెబ్బతిన్నాయని, పబ్లిసిటీ కోసమే ఆమె ఇలాంటి వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. కేటీఆర్ వెంట సాక్షులు దాసోజు శ్రవణ్, సత్యవతి రాథోడ్, బాల్కసుమన్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నాంపల్లి కోర్టుకు వచ్చారు. 2లో

# గంగారెడ్డి హత్యపై ప్రభుత్వం సీరియస్

### చేసిన వారిని..చేయించిన వారినీ వదలబోం

### మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ



జగిత్యాలలో కాంగ్రెస్ నేత గంగారెడ్డి హత్యపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, దోషులను వదిలేది లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మర్డర్ ఎవరు చేసినా.. ఎవరు చేయించినా వదిలేది లేదని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీతో ఇప్పటికే మాట్లాడటం జరిగిందని తెలిపారు.

హైదరాబాద్ : జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడి హత్య, ఆ తరువాత జరిగిన పరిణామాలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జీవన్ రెడ్డితో ఇప్పటికే పీసీసీ చీఫ్ మాట్లాడారని తెలిపారు. జీవన్ రెడ్డితో నేను కూడా మాట్లాడుతా అని మంత్రి చెప్పారు. జీవన్ రెడ్డి పార్టీలో అత్యంత సీనియర్ నేత అని... ఆయన సేవలను తాము వినియోగించు కుంటామన్నారు. పార్టీలో జీవన్ రెడ్డి గౌరవానికి భంగం కలిగించమని వెల్లడించారు. చనిపోయిన బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. జీవన్ రెడ్డి కంటే ముందే మా కుటుంబం కాంగ్రెస్‌లో ఉంది. గంగారెడ్డి హత్యకు నాకు సంబంధం లేదని ఎమ్మెల్యే సంజయ్ స్పష్టం చేశారు. వేరే కారణాలతోనే గంగారెడ్డి హత్య జరిగిందన్నారు. గంగారెడ్డి హత్యతో కొందరు 2లో

# రాహుల్ గాంధీ ద్వంద్వ విధానాలు

### హరీశ్‌రావు మండిపాటు

హైదరాబాద్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ద్వంద్వ విధానాలు, మోసపూరిత వైఖరి టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యలతో మరోసారి రుజువైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశమంతా తిరిగి రాజ్యాంగ రక్షణ కోసం ప్రవచిస్తుంటే, తెలంగాణలో మాత్రం ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించడం కాంగ్రెస్ పార్టీ రాహుల్‌గాంధీ గారి ద్వంద ప్రమాణాలకు నిదర్శనం అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకే ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నామని స్వయంగా రాష్ట్ర పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

మిగతాది 2లో

# నీ తాటాకు చప్పుళ్లకు భయపడే వాళ్లం కాదు

తాజాగా కేటీఆర్ లీగల్ నోటీసుపై కేంద్రమంత్రి ఘాటైన జవాబిచ్చారు. తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు. రాజకీయంగా ఎదుర్కోలేక నోటీసులా.. విమర్శలకు నోటీసులే సమాధానమా.. అయితే నీకు నోటీసులు పంపుతా... కాచుకో. నువ్వు సుద్దపూస అనుకుంటున్నవా.. నన్ను అవమానిస్తూ మాట్లాడితేనే బదులిచ్చిన. మాటకు మాట... నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా అంటూ ఘాటుగా సమాధానం ఇచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ తనకు లీగల్ నోటీసు పంపినట్లు మీడియాలో చూసినట్లు తెలిపారు. లీగల్ నోటీసుతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీస్ ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోందని... స్పష్టం చేశారు. తనపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే అని చెప్పుకొచ్చారు. అందుకు బదులుగానే మాట్లాడినట్లు తెలిపారు.కేంద్రమంత్రి బండి సంజయ్‌కు మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని .. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు. అక్టోబర్ 19న బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ తన నోటీసుల్లో పేర్కొన్నారు. తాను డ్రగ్స్ తీసుకుంటానని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డానని నిరాధారణ ఆరోపణలు చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తన తండ్రి కేసీఆర్ పేరును కూడా కేంద్రమంత్రి ప్రస్తావరించారని నోటీసుల్లో పేర్కొన్నారు.

## ప్రతిష్టకు భంగం కలిగించిన బండి సంజయ్

ఆయన వ్యాఖ్యలు తన వ్యక్తిత్వాన్ని అవమానపరిచేలా, ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయన్నారు. తనను అప్రతిష్ట పాలు చేయాలన్న దురుద్దేశతంతోనే ఆయన కామెంట్స్ చేశారని నోటీసులో కేటీఆర్ తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్టానుసారంగా తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసత్య ప్రచారం చేసినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా క్షమాపణలు చెప్పకుంటే పరువు నష్టం దావా, క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రాహుల్ గాంధీ ద్వంద్వ విధానాలు

ఇతర రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చేందుకు రాజ్యాంగాన్ని కాపాడుతున్నానని చెప్పుకుంటూ, అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం రాజ్యాంగాన్ని ఖూనీ చేయడం రాహుల్ గాంధీ ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని హరీశ్‌రావు మండిపడ్డారు.

# నాంపల్లి కోర్టులో నాగార్జున పరువు నష్టం కేసు

### అడ్వకేట్ ద్వారా రిప్లై దాఖలు చేసిన కొండా సురేఖ

హైదరాబాద్ : మంత్రి కొండా సురేఖపై ప్రముఖ సినీనటుడు నాగార్జున వేసిన పరువునష్టం దావాపై నాంపల్లి స్పెషల్ కోర్టులో విచారణ జరిగింది. మంత్రి కొండా సురేఖ తరఫున అడ్వకేట్ గుర్మీత్ సింగ్ రిప్లై ఫైల్ చేశారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 30కి వాయిదా వేసింది. సినీ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబాన్ని, వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ ఇటీవల మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో నాగార్జున ఆమెపై పరువు నష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠ దెబ్బతీసేలా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాంపల్లి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నాగార్జున కేసుతో మంత్రి కొండా సురేఖకు నాంపల్లి స్పెషల్ కోర్టు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. హీరో నాగార్జున వేసిన క్రిమినల్, పరువునష్టం దావా కేసులో వివరణ ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అక్కినేని నాగ చైతన్య, సమంత విడిపోవడానికి కేటీఆర్ కారణమంటూ కొండా సురేఖ చేసిన కామెంట్స్‌పై నాగార్జున కోర్టును ఆశ్రయించారు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. ఓపెన్ కోర్టులో నాగార్జున సహా సాక్షులుగా ఉన్న యార్లగడ్డ సుప్రియ, మెట్ల వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని న్యాయమూర్తి ఇప్పటికే రికార్డు చేశారు. నాగార్జున అందించిన ఆధారాలను పరిగణలోకి తీసుకున్నారు. నాగార్జునపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి వివరణ ఇవ్వాలని కొండాకు జారీ చేసిన నోటీసుల్లో కోర్టు పేర్కొంది.

# సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ అణచివేత కుట్రలు

### ఎన్నికల ముందు కమలాహారిస్ బృందంపై దుమారం

న్యూయార్క్ : సోషల్ మీడియా దిగ్గజ ప్లాట్ ఫాం 'ఎక్స్'ను అణచివేయడానికి డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ బృందం కుట్ర పన్నుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమలా హారిస్ బృందంలో ఇంగ్లాండ్‌కు చెందిన పొలిటికల్ ఆపరేటివ్ మోర్గాన్ మెక్ స్వీనీ ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, మోర్గాన్ మెక్ స్వీనీ 'సెంటర్ ఫర్ కౌంటరింగ్ డిజిటల్ హేట్' అనే సంస్థను నడిపిస్తున్నారు. ఇంగ్లాండ్ ప్రధాని స్టీమర్ కు చెందిన లేబర్ పార్టీతో ఆ కంపెనీకు సత్సంబంధాలు ఉన్నాయి. అయితే తాజాగా సీసీడీహెచ్ సంస్థకు సంబంధించిన కొన్ని పత్రాలను ది డిస్‌ఇన్ఫర్మేషన్ క్రానికల్ అనే సంస్థ బయటపెట్టింది. 2024లో రూపొందించిన డాక్యుమెంట్లలో ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలోని ఎక్స్ ను అణచివేయడం ఎలా అనే దానిపై స్పష్టంగా పేర్కొంది. 'కిల్ మస్క్స్ ట్విటర్' పేరుతో ఇది ఉంది. ఎక్స్‌ను ఆర్థికంగా దెబ్బతీయడం, ప్రకటనలు ఇచ్చేవారిని భయపెట్టడం వంటి సంచలన విషయాలు ఉన్నాయి. కమలా బృందం చేస్తున్న పనిపై ఎలాన్ మస్క్ స్పందిస్తూ.. ఈ ఘటన అమెరికాలో క్రిమినల్ చట్టాలను ఉల్లంఘిస్తూ ఎన్నికల్లో జోక్యం చేసుకొనేలా ఉందని, సీసీడీహెచ్ దాని దాతలపై పోరాడతామని చెప్పారు. రిపబ్లికన్ల తరఫున అధ్యక్ష అభ్యర్థిగా బరిలో నిలిచిన డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పుల తర్వాత ఎలాన్ మస్క్ ఆయనకు అండగా నిలిచిన విషయం తెలిసిందే. ట్రంప్‌ను ఉద్దేశించి మస్క్ ఓ కార్యక్రమంలో కూడా ప్రసంగించారు. పని ఒత్తిడి, అధిక పని గంటలతో శారీరకంగా, మానసికంగా కుంగిపోయి ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. ఇలాంటి సమయంలో వారానికి 100 గంటలు పని చేస్తేనే వేగంగా విజయాన్ని పొందొచ్చని ఎలాన్ మస్క్ అభిప్రాయపడ్డారు. 'మీరు వారానికి 100 గంటలు పనిచేస్తే ఇతరులు 50 గంటలు పనిచేసిన దానికంటే రెట్టింపు ఫలితం సాధిస్తారు. నేను, నా సోదరుడు రాత్రుళ్లు కోడింగ్ చేసేవాళ్లం' అని తెలిపారు. దేశం అభివృద్ధి చెందాలంటే యువత వారానికి 70 గంటల పాటు పనిచేయాలని ఇన్ఫోసిస్ సీఈవో నారాయణ మూర్తి అప్పట్లో చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. పని గంటలను పరిస్థితులకు తగ్గట్టు సవరించుకోకపోతే అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడలేమని అభిప్రాయపడ్డారు. 'దేశ యువతను విజ్ఞప్తి చేస్తున్నా. ఇది నా దేశం. నా దేశం కోసం వారానికి 70 గంటల పాటు పని చేసేందుకు నేను సిద్ధం అంటూ యువత కూడా నాతో పాటు ముందుకు రావాలని నారాయణ మూర్తి పిలుపునిచ్చారు. ఈ కామెంట్స్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి.

# వయనాడ్ ప్రజలు నా కుటుంబ సభ్యులే

ఇక్కడి ప్రజల కోసం తాను ఎప్పటికీ పోరాడుతూనే ఉంటానన్నారు. తన తల్లి ఇక్కడ ఉన్నారని, తండ్రి చనిపోయిన తర్వాత తన సోదరి ప్రియాంక గాంధీ అమ్మను చూసుకుంటున్నార్నారు. ప్రియాంక 17 ఏళ్ల వయసులో తండ్రిని కోల్పో యిందని, అయినప్పటికీ తమ తల్లికి తోడుగా నిలిచిందని రాహుల్ తెలిపారు. ప్రియాంకగాంధీ కుటుంబం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమన్నారు. వయనాడ్ ప్రజలే ప్రియాంక కుటుంబమన్నారు. ఆ కుటుంబం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమన్నారు. వయనాడ్ ప్రజలకు తన సోదరిని అప్పగిస్తున్నానని, ప్రియాంక గాంధీని ఇక్కడి ప్రజలే రక్షించుకోవాలన్నారు. అనధికార ఎంపీగా తాను కూడా తరచూ వయనాడ్‌కు వస్తుంటానని రాహుల్ గాంధీ తెలిపారు. వయనాడ్ సభలో సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖర్గేతో పాటు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొన్నారు. వయనాడ్ ఎంపీగా కాంగ్రెస్ నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేస్తుండగా.. లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) నుంచి సీపీఐకి చెందిన సత్యన్ మొకేరి, బీజేపీ నుంచి నవ్య హరిదాస్ పోటీచేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ తన రాజకీయ అనుభవం ఆధారంగా ప్రియాంక గాంధీకి సవాలు విసిరారు. సింగపూర్, నెదర్లాండ్స్‌లో పనిచేసిన నవ్య కోజికోడ్ కౌన్సిలర్‌గా ఉన్నారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ నామినేషన్ దాఖలు చేయడానికి ముందు వయనాడ్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో పాటు ఇతర సీనియర్ నేతలు పాల్గొనగా.. ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేసుకుంటూ ప్రియాంక, రాహుల్ ముందుకుసాగారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ర్యాలీలో రాహుల్, ప్రియాంక ఉత్సాహంగా కనిపించారు. మధ్యలో కాంగ్రెస్ శ్రేణులకు రాహుల్ ఫ్లయింగ్ కిస్ ఇచ్చారు. అలాగే రాహుల్, ప్రియాంక తన ర్యాలీ దృశ్యాలను స్వయంగా ఫోన్‌లో చిత్రీకరించారు. ర్యాలీకి ముందు పార్టీ నాయకుల సమక్షంలో ప్రియాంక గాంధీ నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. ర్యాలీ తర్వాత పార్టీ కార్యకర్తలు, అభిమానుల ను ఉద్దేశించి ప్రియాంక గాంధీ ప్రసంగించారు. వయనాడ్ ప్రజలకు సేవ చేసేందుకు తాను ఇక్కడి నుంచి పోటీచేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేస్తారని ప్రచారం జరిగినా ఆమె పోటీకి దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ప్రచారం మాత్రమే నిర్వహించారు. వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక నేపథ్యంలో ఆమె ఇక్కడి నుంచి పోటీచేస్తున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్, రాయబరేలీ స్థానాల నుంచి పోటీచేయగా.. రెండు చోట్ల విజయం సాధించారు. దీంతో వయనాడ్ స్థానానికి ఆయన రాజీనామా చేశారు. దీంతో వయనాడ్ ఉప ఎన్నికకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. నవంబర్13న ఇక్కడ పోలింగ్ జరగనుంది. 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆమె క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చారు. అప్పటి నుంచి ప్రియాంక గాంధీ పార్టీ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రియాంక గాంధీ ఎంపీగా గెలిస్తే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక కలిసి పార్లమెంటులో అడుగుపెట్టడం ఇదే మొదటిసారి అవుతుంది.

# నాంపల్లి కోర్టుకు హాజరైన కెటిఆర్

కేటీఆర్‌తో పాటు దాసోజు శ్రవణ్ వాంగ్మూలాలు నమోదు చేసిన నాంపల్లి కోర్టు.. మిగిలిన సాక్షుల వాంగ్మూలాలను ఈనెల 30న నమోదు చేయనుంది. మంత్రి కొండా సురేఖ తన పరువు, ప్రతిష్ట దెబ్బ తీసే విధంగా మాట్లాడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం నాంపల్లి కోర్టుకు తెలిపారు. తనపై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాంపల్లి ప్రత్యేక కోర్టును ఈ సందర్భంగా కేటీఆర్ అభ్యర్థించారు. గత 18 ఏళ్లుగా రాజకీయ జీవితంలో తాను ఉన్నానన్నారు. అయితే ఆమె.. తన మాటలతో తానను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాంపల్లి కోర్టులో మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలపై విచారణ జరిగింది. అందులోభాగంగా కేటీఆర్ నాంపల్లి ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. రాజకీయ కక్ష్య సాధింపు చర్యలో భాగంగానే ఆమె ఇలాంటి వాక్యాలు చేసిందని కేటీఆర్ ఆరోపించారు. సమాజంలో తనకు మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని.. అయితే వాటిని దిగజార్చాలానే ఆమె ఈ తరహా వాఖ్యలు చేసిందని కోర్టుకు కేటీఆర్ విన్నవించారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సమర్పించినట్లు కోర్టుకు తెలిపారు. ఆ క్రమంలో యూట్యూబ్ లింక్స్‌తోపాటు పేపర్ స్టేట్‌మెంట్స్ సైతం కోర్టుకు ఇచ్చానని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పారు. ఈ నేపథ్యంలో చట్ట ప్రకారం మంత్రి కొండ సురేఖపై చర్యలు తీసుకోవాలని కోర్టుకు ఆయన కోరారు. కేటీఆర్ వ్యాఖ్యలపై కోర్టు స్పందించింది. మంత్రి కొండ సురేఖ ఏమి వాఖ్యలు చేసిందని కేటీఆర్‌ను ప్రశ్నించింది. దీంతో ఫిర్యాదు కాపీలో వివరాలన్నీ సమగ్రంగా ఉన్నాయని కోర్టుకు కేటీఆర్ తరఫు న్యాయవాది తెలిపారు. దీంతో వాటినే ప్రామాణికంగా తీసుకోవాలా? లేకుంటే స్టేట్మెంట్ ఇస్తారా? అని కోర్టు మళ్లీ ప్రశ్నించింది. ఆ వెంటనే మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలు చాలా అసహ్యంగా ఉన్నాయన్నారు. ఆ వివరాలు చెప్పమంటే చెప్తానని కోర్టుకు కేటీఆర్ తెలిపారు. హీరో నాగ చైతన్య, హీరోయిన్ సమంతా విడాకుల అంశంలో తెలంగాణ మంత్రి కొండా సురేఖ తనపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. ఆమెపై చర్యలు తీసుకోవాలంటూ నాంపల్లి ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారణకు మాజీ మంత్రి కేటీఆర్ బుధవారం నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. అయితే ఈ కేసులో మంత్రి కొండా సురేఖపై కేటీఆర్ రూ. 100 కోట్ల పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. నాగ చైతన్య, సమంత విడాకులకు కారణం కేటీఆర్ అంటూ మంత్రి కొండా సురేఖ తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా.. కేటీఆర్ వల్ల చాలా మంది హీరోయిన్లు.. త్వరగా పెళ్లి చేసుకుని జీవితంలో స్థిరపడిపోయారన్నారు. కొండ సురేఖ చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో టాలీవుడ్ ప్రముఖులు సైతం స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యలను ఖండించారు. ఇక టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున సైతం మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. మరోవైపు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు మంత్రి కొండ సురేఖ మీడియా ముందు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఆందోళన

హెచ్చరిక చేశారు. కంపెనీ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఒపుకునేది లేదని తేల్చిచెబుతున్నారు. కాగా, కంపెనీని ఏర్పాటును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఎట్టిపరిస్థితలో పరిశ్రమ నిర్మాణాన్ని అడ్డుకుంటామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారు. నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నకిరేకల్‌లో అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఇక మాజీ ఎమ్మెల్యేలు గ్యాదరి కిశోర్, రవీంద్రకుమార్ నాయక్‌లను గృహ నిర్బంధంలో ఉంచారు. రామన్నపేటలో గతంలో లాజిస్టిక్ పార్కు, డ్రైపోర్టు కోసం రైతుల నుంచి కొనుగోలు చేసిన భూముల్లో కాలుష్య కారక సిమెంట్ కంపెనీ ఏర్పాటుకు అదాని చర్యలు ప్రారంభించారు. 65.5 ఎకరాల్లో కంపెనీ స్థాపనకు రూ.1,400 కోట్లు ఖర్చు చేయనున్నారు. స్టాండ్ అలోన్ సిమెంట్ గ్రైండింగ్ యూనిట్‌లో ఏటా 6.0 ఎంఎంటీపీఏ సిమెంట్ ఉత్పత్తికి ప్రతిపాదనలు చేశారు. ఈ నెల 23న ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నారు. సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తున్న ప్రజలు ప్రభుత్వం, అదానీని తప్పు బడుతూ పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. పరిశ్రమ స్థాపన నిర్ణయాన్ని ఉపసహించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# గంగారెడ్డి హత్యపై ప్రభుత్వం సీరియస్

రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. తాను జగిత్యాల అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. గంగారెడ్డి హత్యపై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాల్సిందే అని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు. మరోవైపు ముఖ్య అనుచరుడు గంగారెడ్డి హత్యతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. గంగారెడ్డి హత్యకు నిరసనగా జగిత్యాలలో నిరసనలు కూడా చేపట్టారు. ఒకనొక సమయంలో పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు జీవన్ రెడ్డి. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో ఫోన్‌లో మాట్లాడే సమయంలోనూ ఎమ్మెల్సీ అసహనం వ్యక్తం చేశారు. నా 40 ఏళ్ల రాజకీయ జీవితానికి కాంగ్రెస్ మంచి బహుమతి ఇచ్చింది. పార్టీలో కొనసాగడం సాధ్యం కాదు. ఇంతకాలం మానసికంగా అవమానాలకు గురైనా భరించా. ఇప్పుడు భౌతిక దాడులకు పాల్పడుతురు. దయచేసి నన్ను క్షమించండి అన్నా అంటూ జీవన్ రెడ్డి ఫోన్ కట్ చేశారు. అంతేకాకుండా... మీ పార్టీకి.. మీకు ఓ దండం.. మీ పార్టీలో నేను ఇక ఉండను.. ఇక నైనా బతక నివ్వండి అంటూ విప్ లక్ష్మణ్ కుమార్‌తో వ్యాఖ్యలు చేశారు. అయితే గంగారెడ్డి హత్యతో జగిత్యాల జిల్లాలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. హత్యకు నిరసనగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిరసనకు దిగారు. జగిత్యాలలోని పాత బస్టాండ్ ఆవరణలో నడి రోడ్డుపై కూర్చొని ఆందోళనకు దిగారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కూడా జీవన్‌రెడ్డితో కలిసి ఆందోళనకు దిగారు. పోలీసులు డౌన్ డౌన్ అంటూ కార్యకర్తల నినాదాలు చేశారు. దాదాపు రెండు గంటల పాటు ఎమ్మెల్సీ ధర్నా చేశారు. మరోవైపు గంగారెడ్డిని హత్య చేసిన నిందితుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అలాగే నిందితుడి నుంచి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. కాల్ డేటా, వాట్సాప్ డేటాను పరిశీలిస్తున్నారు. అలాగే పోలీసులతో నిందితుడికి సంబంధాలపై విచారణ కొనసాగుతోంది.

# కాళేశ్వరంపై కొనసాగిన విచారణ

దాదాపు మూడు గంటల పాటు 130కి పైగా ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది.మేడిగడ్డ బ్యారేజీ పూర్తి అయినట్లు ఇచ్చిన సర్టిఫికెట్‌లో నిబంధనలు పాటించలేదని నాగేందర్ తెలిపారు. రామగుండం ఈఎన్‌సీ చేతిలోనే మూడు బ్యారేజీలు నడిచినట్లు కమిషన్ ముందు చెప్పారు. మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లే బ్యారేజీలలో లీకేజీలు జరిగాయా అని.. గేట్స్ ఆపరేషన్ ఎవరి ఆధ్వర్యంలో జరుగుతాయి? నీళ్లను ఎవరు స్టోరేజ్ చేయమన్నారని కమిషన్ ప్రశ్నించింది. అలాగే వరదల సమయంలో గేట్లు ఓపెన్ చేయకూడదని ఎవరు ఆదేశించారని నాగేందర్‌ను క్వశ్చన్ చేసింది. పరిమితికి మించి మ్యారేజీలలో నీళ్లను స్టోర్ చేయమని ఎవరు ఆదేశించారని కమిషన్ అడిగింది. మెయింటెనెన్స్ అండ్ ఆపరేషన్ డిపార్ట్‌మెంట్ మాన్యువల్ ప్రిపేర్ చేసిందా అంటూ ఈఎన్‌సీ నాగేందర్‌ను కాళేశ్వరం కమిషన్ ప్రశ్నించింది. రామగుండం ఈఎన్‌సీ నిబంధనలు పాటించలేదని కమిషన్ ముందు ఈఎన్‌సీ నాగేందర్ చెప్పినట్లు తెలుస్తోంది. రామగుండం ఈఎన్‌సీ స్టేట్ అండ్ సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ నిబంధనలు పాటించలేదన్నట్లుగా కమిషన్ ముందు చెప్పారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లనే మూడు బ్యారేజీలు డ్యామేజ్ అయ్యాయా అని కమిషన్ ప్రశ్నించగా.. 2021 జనవరి వరకు ఆపరేషన్ సైన్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేకమైన సిబ్బంది లేరని కమిషన్ ముందు నాగేందర్ తెలిపారు. 2021 జనవరిలో ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ టీం ఫామ్ అయిన తర్వాత రామగుండం ఈఎన్‌సీకి రిపోర్టు ఇచ్చామని తెలిపారు. ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ ఇచ్చిన రిపోర్ట్స్ పై ఎలాంటి యాక్షన్ రామగుండం ఈఎన్‌సీ తీసుకోలేదన్నారు. ఓ అండ్ ఎం ఇన్స్పెక్షన్ రిపోర్టును కమిషన్‌కు ఈఎన్‌సీ నాగేందర్ సబ్మిట్ చేశారు. సీడబ్ల్యూసీ మాన్యువల్ నిబంధనలు ఫాలో చేశారని కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఫాలో చేయలేదని నాగేందర్ సమాధానం ఇచ్చారు. డ్యామ్ సేఫ్టీ నిబంధనలు పాటించారని అధికారులను కాళేశ్వరం కమిషన్ అడిగింది. నిర్మాణ సంస్థలు అగ్రిమెంట్ ఆపరేషన్స్ ప్రోటోకాల్ డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ ఫాలో అయ్యారా అన్న ప్రశ్నకు కాలేదని నాగేందర్ సమాధానం చెప్పారు. వెదర్స్ షెడ్యూల్ ఫాలో అయ్యారా అని ప్రశ్నించగా.. దానికి కూడా కాలేదనే ఈఎన్సీ సమాధానం చేశారు. మూడు బ్యారేజీలలో నీళ్లను నిల్వ చేశారా అని కమిషన్ ప్రశ్నించగా.. 2019 నుంచి మూడు బ్యారేజీలలో పరిమితి నీళ్లను నిలువ చేసినట్లు కమిషన్ ముందు నాగేందర్ వెల్లడించారు. ప్రమాదం జరిగే ముందు ఓ అండ్ ఎం పరిశీలన చేశారా అని.. బ్యారేజీలలో నీళ్లను నిలువ చేయాలని ఎవరు? ఆదేశించారంటూ కమిషన్ అడిగిన క్వశ్చన్‌కు... రామగుండం ఈఎన్సీకి మౌకిక ఆదేశాలు ఉన్నాయి అన్నట్లుగా కమిషన్ ముందు ఈఎన్‌సీ నాగేందర్ చెప్పుకొచ్చారు.

# ఉగ్రవాదంపై పోరుకు ప్రపంచం ఏకతాటిపై నిలవాలి

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర నేరుగా ఏ దేశం పేరును ప్రస్తావించకపోయినప్పటికీ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్‌కు చైనా ఆర్థిక సహాయాన్ని ఎండగట్టారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే రాడికలైజేషన్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతను అతివాదులుగా మారేందుకు ప్రేరేపించడాన్ని సమష్టిగా ప్రపంచదేశాలు అడ్డుకోవాలని అన్నారు. అంతర్జాతీయ తీవ్రవాదంపై యూఎన్ కాంప్రహెన్సివ్ కన్వెన్షన్‌లో ప్రస్తావించిన పెండింగ్ అంశాలపై కూడా అంతా కలిసికట్టుగా పనిచేయాలని సభ్యదేశాలకు మోదీ పిలుపునిచ్చారు. సైబర్ సెక్యూరిటీ అనేది కీలకమని, సైబర్ సెక్యూరిటీ, సేఫ్, సెక్యూర్ ఏఐపై అంతర్జాతీయ రెగ్యులేషన్సపై సభ్యదేశాలు కలిసకట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, డబ్ల్యూటీఓ వంటి గ్లోబల్ సంస్థల్లో కూడా ఎప్పటికప్పుడు సంస్కరణలు తెచ్చేందుకు ముందుకు రావాలని సూచించారు. చర్చలు, దౌత్యానికి భారత్ బాసటగా నిలుస్తుందని, యుద్దానికి కాదని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఆహారం, నీరు, ఇంధనం, ఆరోగ్యం వంటి అంశాలు అన్ని దేశాలకు ప్రాధాన్యతాంశాలని అన్నారు. 'బ్రిక్స్' అంటే విభజన గ్రూప్ కాదని, పబ్లిక్ ఇంట్రస్ట్ గ్రూప్ అనే స్పష్టమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు మనం ఇవ్వాలని అన్నారు. బ్రిక్స్ భాగస్వామ్య దేశంగా కొత్త కొత్తదేశాలకు స్వాగతం పలికేందుకు ఇండియా సిద్ధంగా ఉందని మోదీ స్పష్టం చేశారు. అయితే ఇందుకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిక్స్ వ్యవస్థాపక దేశాల అభిప్రాయాలను గౌరవించాల్సి ఉంటుందన్నారు. జోహెన్నెస్‌బర్గ్ సమ్మిట్‌లో అంగీకరించిన సిద్దాంతాలు, ప్రమాణాలు, క్రైటీరియా, ప్రొసీజర్‌ను తూచ తప్పకుండా సభ్యదేశాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని దిశానిర్దేశర చేశారు.

# దూసుకొస్తున్న దావా తుఫాన్

### పలు రైళ్లు దారి మళ్లింపు

భువనేశ్వర్ : 'దానా' తుపాను ప్రభావం నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే తాజాగా మరికొన్ని రైళ్లను రద్దు చేసింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని కొన్ని రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు పేర్కొంది. 23, 24, 25, 26, 27, 29 తేదీల్లో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తుపాను నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్య కేంద్రాల్లో రైళ్ల రాకపోకల సమాచారం కోసం 17 నగరాలు/పట్టణాల్లో హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు దాదాపు 200 రైళ్ల సర్వీసులను రద్దు, దారిమళ్లించినట్లు సమాచారం. మరోవైపు, ఈ తుపానుతో ఒడిశా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందస్తు చర్యల్లో భాగంగా ఇప్పటికే 23వ తేదీ నుంచి 25 వరకు జరగాల్సిన పరీక్షలన్నింటినీ రద్దు చేసింది. ఈ నెల 27న జరగాల్సిన ఒడిశా సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షను సైతం వాయిదా వేశారు. కొత్త తేదీని తర్వాత ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే, ఈ నెల 24, 25 తేదీల్లో నందన్‌కానన్ జూ, బొటానికల్ గా÷-డ్గ÷న్‌లకు సందర్శకులను అనుమతించరాదని నిర్ణయించారు. అలాగే, నేటి నుంచి ఈనెల 25 వరకు సిమిలిపాల్ టైగర్ రిజర్వు, భిటార్కనిక జాతీయ పార్కులను మూసివేస్తున్నట్లు తెలిపారు. తుపాను సమయంలో మూగ జీవాలకు ఆశ్రయం కల్పించాలని మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి గోకులానంద మల్లిక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జంతువులు ఏవైనా గాయపడినట్లు గుర్తిస్తే.. 1962 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

# గాంధీలో నీటికి కొరత లేదు

### వార్తలను కొట్టి పారేసిన సూపర్నెంట్

హైదరాబాద్ : సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో నీటి కొరత ఉందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజకుమారి స్పష్టం చేశారు. నీటి సమస్యతో సర్జరీలు జరగక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వస్తున్న వార్తలను ఆమె కొట్టిపారేశారు. ఆసుపత్రుల్లో రోగులకు సకాలంలో మంచినీరు అందిస్తున్నట్లు తెలిపారు. 20 ఏళ్ల క్రితం అమర్చిన మోటార్లు సరిగా పనిచేయకపోవడంతో వాటిని స్థానంలో ఆరు కొత్త మోటార్లను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కొత్త మోటర్లు ఏర్పాటుచేసే క్రమంలో పాతవాటిని కాసేపు నిలిపివేయడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు చెప్పారు. పాత మోటర్ల పనితీరు సరిగా లేనందున సమస్య తలెత్తిందని, వాటి స్థానంలో కొత్త మోటార్లను అమర్చి సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గాంధీ ఆసుపత్రికి వైద్య కోసం వచ్చే రోగులు అపోహలను నమ్మవద్దని సూచించారు.

# విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

**- ఫీజు రీఎంబర్సుమెంటు వెంటనే మంజూరు చేయాలి**

**- కలెక్టరేట్ ముట్టడించిన బిజెవైఎం నాయకులు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెండింగులో ఉన్న ఫీజు రీఎంబర్సుమెంటు, స్కాలరుషిప్పులు ఇవ్వకుండా విద్యార్థులకు నరకం చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీ భరతం పడతామని విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని భారతీయ జనతా యువమోర్చా నాయకులు స్పష్టం చేసారు. విద్యార్థులకు బకాయిలు ఉన్న రూ.7వేల 5వందల కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యువమోర్చా నాయకులు బుదవారం కలెక్టరేటును ముట్టడించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శివంగారి సతీష్ మాట్లాడుతు, అబద్దాలతో కాలం వెల్లదీస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడలు వంచి విద్యార్థులకు న్యాయం చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తున్నా బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారిందని మండిపడ్డారు. ఫీజు రీఎంబర్సుమెంటు, స్కాలరుషిప్పులు పేద విద్యార్థులకు సంజీవనితో సమానమని, వాటిని విడుదల చేయకపోవడం విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రగా ప్రభుత్వం పాటుపడుతున్నట్లు తాము భావిస్తున్నమని అన్నారు. ఫీజులు చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోవైపు ఫీజు రీఎంబర్సుమెంటు బకాయిలు చెల్లిస్తే తప్పా కళాశాలలు నడపలేని స్థితికు చేరుకున్నాయని వివరించారు. చిత్తశుదిలేని కాంగ్రెస్ నాయకుల పరిపాలన వలన విద్యార్థులు బలయ్యే పరిస్థితి దాపురించిందని అసహనం వ్యక్తం చేశారు. విద్యాలయాలను, విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వం విద్యను అంధకారంలోకి నెట్టి, నూతనంగా ఇంటర్నేషనల్ పాఠశాలలు, యూనివర్సిటీలంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుందని ధ్వజమెత్తారు. సమస్యను పరిష్కరించాలని అధికారులకు వినతిపత్రాలు ఇస్తున్నా, ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టులేదని ఎద్దేవా చేశారు. పెండింగులో ఉన్న ఫీజు రీఎంబర్సుమెంటు, స్కాలరుషిప్పులను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో బిజెవైఎం ఆద్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని సతీష్ హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టరు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ ఆందోళనలో దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, నాయకులు అభినయ్, రామగిరి అఖిల్, నరేష్, జంగా చక్రధర్ రెడ్డి, క్రాంతి, సందీప్, కృష్ణ, సంతోష్, విజయ్, వెంకటేష్, ఆకాష్, రిషికేష్ అధిక సంఖ్యలో యువమోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వలిగి ప్రభాకర్ నాయకత్వం వర్ధిల్లాలి...

**- ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా మానుపాటి రవి అడ్వకేట్ నియామకం**

కరీంనగర్ టౌన్, అక్టోబర్23(ది క్రైమ్ న్యూస్): హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు ఎరుకల ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను నూతనంగా నియమించడం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలానికి చెందిన కరీంనగర్ కోర్టులో అడ్వకేట్ వృత్తిలో కొనసాగుతున్న ఆదివాసి ఎరుకల సీనియర్ ఉద్యమ నాయకులు మానుపాటి రవి ఎరుకల ని జిల్లా అధ్యక్షులుగా నియామకం చేశారు. అదేవిధంగా కరీంనగర్ పట్టణానికి చెందిన ఆదివాసి ఎరుకల ముద్దుబిడ్డ బిజిలి శ్రీనివాస్ ని ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇద్దరినీ నియామకం చేయడం జరిగింది. ఈరోజు నుండి వీరిద్దరూ ఎరుకల సమాజం కోసం, ఎరుకల హక్కుల కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల అధ్యక్ష కార్యదర్శులను నియమించి సంఘాన్ని బలోపేతం చేసి ఎరుకల ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా, ఎరుకల ప్రజలు ఎదిగటానికి అధ్యక్ష కార్యదర్శులు కృషి చేయాలని ఈ ఉత్తరంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయల సాయిలు ఎరుకల జారీ చేశారు. ఎరుకల హక్కుల పోరాట సమితి ఎరుకల ప్రజలకు నిరంతరం కృషి చేస్తుందని. జిల్లా అధ్యక్షులుగా నియమకమైన మానుపాటి రవి మాట్లాడుతూ ఎరుకల ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తామని, జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్ ఎరుకల మార్గదర్శకత్వంలో జాతి అభివృద్ధికి కృషి చేస్తానని మానపాటి రవి తెలిపారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి కిషన్ ఎరుకల వొలుగుత్తుల పోచయ్య ఎరుకల వోలుగుమాను బలరాం ఎరుకల రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు జై భీలుకృతజ్ఞతలు తెలిపారు.







# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- బేగంపేట జడ్పీహెచ్ఎస్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాఠశాలలో స్కావెంజర్ ఏర్పాటు చేసుకున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద నిర్మించిన డైనింగ్ హాల్ వినియోగించకపోవడం గమనించిన కలెక్టర్ దానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్‌లో ఫ్యాన్, విద్యుత్ సౌకర్యం కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల హెడ్మాస్టర్ ఎల్.మేరీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంగులను పరామర్శించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, అక్టోబర్23(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించారు. గంగుల మాతృమూర్తి లక్ష్మీ నరసమ్మ అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో కరీంనగర్‌లోని గంగుల నివాసంలో వారి కుటుంబ సభ్యులను కలసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గంగుల తల్లి లక్ష్మీ నర్సమ్మ పార్థివ దేహం పై పుష్ప గుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించారు.

## నిజాయతి గల ఉద్యోగులకు రక్షణ చట్టం రావాలి

**- అవినీతిరహిత సమాజానికి ప్రధాని మోదీ తోడ్పాటు**

**- రామరాజ్యం రాబోతుందంటూ అయోధ్యకు పాదయాత్ర**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** నిజాయతిగా బాధ్యతలను నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, వారి రక్షణ నిమిత్తం స్వతంత్ర న్యాయ చట్టం రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన శాఖాధికారి కెఎస్విఆర్ఎన్ శర్మ అభిప్రాయం వ్యక్తం చేశారు. శర్మ పాదయాత్రం బుధవారం పెద్దపల్లికి చేరుకున్న సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. నిజాయతీగా సేవలు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఎదురవుతున్న బెదిరింపుల సవాళ్ళపై ఏడేళ్ళుగా తాను అలుపెరగని పోరాటం చేస్తున్నాని, తన పోరాటానికి దేశప్రధాని నరేంద్రమోదీ స్పూర్తి తోడయ్యిందన్నారు. దేశంలో రామరాజ్యస్థాపనకు దారి సుగుమం అయ్యిందని, నరేంద్రమోదీ పాలనాదక్షతలో అది కార్యరూపం దాలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అందుకే శ్రీకృష్ణ జన్మస్థలం, అయోధ్య వరకు పాదయాత్ర ద్వార తన సంఘీభావాన్ని తెలిపుతున్నట్లు వివరించారు. ప్రధాని నరేంద్రమోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, చీఫ్ జస్టీసును కలిసి స్వతంత్ర న్యాయ చట్టం అమలయ్యేలా కోరనున్నట్లు శర్మ తెలిపారు.

# కేంద్ర మాజీ మంత్రి 'సర్వే'ను సత్కరించిన శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి అక్టోబర్ 23 (ది క్రైమ్ న్యూస్):** కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ ను కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణను శేరి సతీష్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని వాటిని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిఎస్పి కూకట్‌పల్లి కంటెస్టెడ్ అభ్యర్థి ప్రస్తుత కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, చిటకోరు కృష్ణ, రాచమల్ల శేఖర్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ జి శేఖర్, రావుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజాయ్మెంట్ సర్వే పై రైతులు తమ అభిప్రాయాలను తెలియజేయాలి





**పెద్దపల్లి, పతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని బుధవారం పేట, రాజాపూర్ గ్రామంలో చేపట్టిన ఎంజాయ్మెంట్ సర్వే పై రైతులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని రాజాపూర్, బుధవారం పేట గ్రామాలలో అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులు సరిచేయడానికి రామగిరి మండలం బుధవారం పేట, రాజాపూర్ గ్రామాలలో దాదాపు 700 ఎకరాల ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తి చేశామని అన్నారు. గ్రామంలో పూర్తి చేసిన ఎంజాయ్ మెంట్ సర్వే పై రైతులు ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నా దరఖాస్తు ద్వారా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రైతుల అంగీకారం తో సర్వే నివేదిక ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు జారీ చేయుటకు గాను తహసీల్దార్, ఆర్.డి.ఓ.కు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జి మంథని రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, రామగిరి మండల తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపీఠం అవార్డులకు దరఖాస్తులు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ధర్మపీఠం విశ్వ మానవ వికాస కేంద్రం ఆధ్యర్యంలో డిజిటల్, పత్రిక, ప్రింట్ మీడియా, సోషల్ మీడియా, యుట్యూబ్ రంగాల్లో విశేష కృషిచేస్తున్న జర్నలిస్టులు, ఎడిటర్లకు అవార్డులు జిల్లాల వారిగా ఇవ్వనున్నట్లు కూచన మల్లయ్య మహర్షి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మానవీయ కోణంలో ఆలోచింపజేసే సమాజ ప్రయోజనాలే పరమావధిగా వార్త కథనాలు రాసి ప్రచురించిన, సోషల్ మీడియా యూ ట్యూబ్ లో ప్రసారం అయిన కథనాలకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందిస్తామన్నారు. ధర్మపీఠం అవార్డులను తెలంగాణలోని ముప్పై మూడు జిల్లాల నుంచి ఒక్కొక్కరికి ఉత్తమ ప్రశంస పత్రం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎలాంటి ఫీజు లేదని ఆసక్తి కలవారు వారి వివరాలు 7095026350 వాట్ఫ నంబర్‌కు పంపించాలని, నేరుగా సంప్రదించవచ్చని సూచించారు.

## మంథని బ్రిడ్జి వద్ద ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయాలి

**- కమీషనరుకు కాంగ్రెస్ నేతల వినతి**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి-మంథని రహదారి మధ్యలో ఉన్న బ్రిడ్జీ వద్ద ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి మునిసిపల్ కమీషనరుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ మాట్లాడుతూ, రాత్రి వేళల్లో వెలుతురు తక్కువగా ఉండటం వల్ల ఈ ప్రాంతంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎదురుగా వస్తున్న వాహనదారులను భారీ వాహనాలు గుర్తించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నయని, దీనివల్లే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నయని వివరించారు. అధికారులు వెంటనే స్పందించి ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కిషన్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూగిళ్ళ వీరేశం, ఉపాధ్యక్షులు పర్శవేన మోహన్ యాదవ్, నాయకులు గడ్డం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్‌కు ఘన సన్మానం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్ ను సర్వాయి పాపన్న గీత కార్మిక గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పదవీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాములు గౌడ్, నాయకులు సింగం సత్తయ్య గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు పడాల కొమురయ్య గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షుడు బాలసాని వెంకటేశం గౌడ్, కోల లక్ష్మణ్ గౌడ్, పాలకుర్తి మాజీ ఎంపీపీ గంగాధర్ రమేష్ గౌడ్, పొన్నం సత్తయ్య గౌడ్, పడాల వెంకటేశం గౌడ్, సుద్దాల సతీష్ గౌడ్, ఎరుకొండ చంద్రయ్య గౌడ్, కిరణ్ గౌడ్, బాలసాని అంజయ్య గౌడ్, సింగం కిరణ్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## రాజకీయాల్లో కుటుంబాల తిష్ట!

భారత రాజకీయ వ్యవస్థ మొత్తం కుటుంబ రాజకీయాలకు ఆలవాలంగా ఉంటోంది. కుటుంబ రాజకీయాలకు దూరంగా ఉండాలన్న కల సాకారం కావడం లేదు. కాంగ్రెస్‌లో కుటుంబ రాజకీయాలు పెనవేసుకు పోయాయి. అలాగే ప్రాంతీయ పార్టీల్లో ఇది మరీ ఎక్కువగా ఉంది. ఒక్క కుటుంబంలో ఎంతమంది ఉంటే అందరూ రాజకీయాల్లో ఉండాలనుకుంటున్నారు. తాజాగా ప్రియాంక వాద్రా కూడా వయనాడ్ ద్వారా రాజకీయ అరంగేట్రం చేయడం చూస్తే ఇది మరోమారు స్పష్టం అవుతుంది. ఒక్కొక్కరు రెండమూడు చోట్లా పోటీ చేయడం, గెలిచాక మరొకరిని దింపడం వంటివన్నీ ఖజానాపై భారం పడేలా చేస్తున్నాయి. తొలుత ఒక్కచోటే పోటీ చేసేలా చట్టం రావాలి. అలాగే కుటుంబంలో ఒక్కరికే రాజకీయ ప్రవేశం ఉండేలా చేయాలి. అప్పుడే దేశ ప్రజాస్వామ్యంలో ఇతరులకు చోటు దక్కుతుంది. రాజీవ్ కుటుంబంలో ఇప్పుడు మరొకరు అంటే ప్రియాంక రాకతో పార్టీ పూర్తిగా వారి గుప్పిట్లోకి వెళుతోంది. రేపు ఎక్కడో ఒకచోటు నుంచి రాబర్ట్ వాద్రా కూడా రాజకీయ ప్రస్తానం మొదలవుతుంది. రాహుల్ ఇప్పటికే వయనాడ్ వదులుకోవడంతో ప్రియాంక ఎంటర్ అవుతున్నారు. రాహుల్ రాయబరేలిని దక్కించుకున్నారు. సోనియా రాజ్యసభలో ఉన్నారు. ఇంట్లో ఉన్న ముగ్గురూ ఎంపిలుగా ఉండబోతున్నారు. రాబర్ట్ కూడా వస్తే వారింట్లోనే నలుగురు అవుతారు. ఇది ఎంతవరకు న్యాయమో ప్రజలు ఆలోచన చేయాలి. ఇలా కుటుంబంలోని అందరినీ చట్టసభలకు పంపితే వారికి దేశం పట్ల ఏమాత్రం బాధ్యత, చిత్తశుద్ది ఉంటుందో ప్రజలు ఆలోచించాలి. సోనియా కుటుంబంతో పాటు లాలూ ప్రసాద్ కుటుంబం, ఫరూక్ అబ్దుల్లా కుటుంబం, అమిత్ షా కుటుంబం, చంద్రబాబు కుటుంబం,కెసిఆర్ కుటుంబం, వెంకటస్వామి కుటుంబం.. కరుణానిధి కుటుంబం...ఇలా చెప్పు కుంటూ పోతే రాజకీయాల్లో అన్నీ కుటుంబాల అజమాయిషీలోకి వెళ్లాయి. వీరికి కుటుంబ అవసరాలు, స్వార్థం తప్ప ప్రజల గురించి ఆలోచన ఉండదు. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు అందుకే నెరవేరడం లేదు. పాలకులు ఎప్పుడూ వీరే కావడం, కొత్తవారికి అవకాశం లేకపోవడంతో మార్పులు కానరావడం లేదు. కుటుంబ పార్టీలు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నాయి. అందుకే పాలనలో కొందరే నిరంతరంగా ఉండే విధానం పోవాలి. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఈ క్రమంలో రాజకీయాల్లో రొటేషన్ పద్దతి రావాలి. కుటుంబాలను దూరం పెట్టేలా సంస్కరణలు చేయాలి. ఒక్కరు ఒక్కచోటు నుంచే పోటీ చేయించగలగాలి. ఒక్కరికి రెండు పర్యాయాలు మించి అవకాశం లేకుండా చేయాలి. లేకుంటే వరుస పెట్టి వ్యాపారంలో లాగా అంతా రాజకీయాల్లో చేరి రాజకీయాలను, పాలనను వ్యాపారంగా మారుస్తున్నారు. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఉండకుండా రెండు టర్ముల కాలాన్ని గరిష్టంగా నిర్ణయించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే ఇప్పుడు ప్రియాంక రావడంతో మొత్తం సోనియా కుటుంబం పెత్తనంలోకి పార్టీ వెళ్లిపోయింది. ఖర్గే పేరుకే కాంగ్రెస్ అధ్యక్షుడు అని చెప్పాలి. లాలూ పార్టీ కావచ్చు, కెసిఆర్, కరుణానిధిల పార్టీలు కావచ్చు... వారే రాజ్యాం ఏలుతున్నారు. రాజకీయా లను మారిస్తేనే యువతకు అవకాశం వస్తుంది. యువత రాజకీయల్లోకి వస్తే మార్పులు కూడా వస్తాయి. దేశం పురోగమిస్తుంది. అందుకే ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే 75 ఏళ్ల స్వాతంత్ర్యోత్సవంలో ఇంకా పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు కూడా పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. ఇదంతా కూడా ప్రజలు కోరి తెచ్చుకున్న దౌర్భాగ్యంగా చూడాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. ఇలా రాజకీయ కుటుంబాలను మోయాల్సిన ఖర్మ మనకు లేదని గుర్తించాలి. కుటుంబ పార్టీలను దూరం పెట్టడం అలవాటు చేసుకోవాలి. వారికి ఓటేయకుండా గట్టిగా నిలబడాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని కుటుంబ సంక్షేమం కోసం పాటుపడే దగుల్బాజీ రాజకీయాలకు చరమగీతం పాడాలి. ప్రజలు పట్టించుకోని కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా పదవిని పట్టుకుని ఉండే పద్దతికి స్వస్తి పలకాలి. కుటుంబాల నుంచి ఒక్కరికే ఛాన్స్ అన్నది రావాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ద విధానం అమల్లోకి తీసుకుని రావాలి. జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నది కేవలం ఓటమికి భయపడే అని ప్రజలు గుర్తించాలి. తరచూ ఎన్నికలు దేశ ఖజానాను దోచేస్తున్నాయి. జమిలి ఎన్నికలకు నిలబడ్డ బిజెపి, ఇలాంటి సంస్కరణ లను కూడా తేవాలి. కుటుంబ పార్టీలను దూరం పెట్టాలి. లేదా కుటుంబంలో ఒక్కరే రాజకీయాలకు అర్హులుగా చేయాలి. అప్పుడే మార్పు వస్తుంది. అప్పుడే ఇంటిల్లిపాదీ రాజకీయాల్లో చేరి ప్రజల నెత్తిన కూర్చునే ఖర్మ తప్పుతుంది. ప్రజాస్వామ్యం బలపడుతుంది.

# ‘మహా’ పీఠం దక్కేదెవరికో?



మహారాష్ట్రలో ఐదేండ్లుగా జరుగుతున్న రాజకీయ ట్విస్టులు, టర్నులూ%ౌ% ఒక సూపర్ హిట్ పొలిటికల్ థ్రిల్లర్‌ను తలపిస్తున్నాయి. చీలికలతో చెల్లాచెదురైన పార్టీల మధ్య త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు కూడా అంతే ఉత్కంఠగా సాగనున్నాయని ప్రస్తుత పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీలతో కలిసి బీజేపీ ‘మహాయుతి’ కూటమిగా, మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే శివసేన, శరద్ పవార్ ఎన్సీపీలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ‘మహా వికాస్ అఘాడి’ కూటమిగా ఈ ఎన్నికల్లో ఆరు పార్టీలు రెండు శిబిరాలుగా ఎన్నికల రణక్షేత్రంలోకి దిగుతున్నాయి. పలు పార్టీలు, ఉప పార్టీల మధ్య పెరిగిన ఈ ఆధిపత్య పోరులో పీఠం దక్కేదెవరికి అన్నదొక సంక్లిష్టమైన ప్రశ్న! దేశంలో భౌగోళికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా, చారిత్రకంగా ఎంతో ప్రత్యేకత కలిగిన మహారాష్ట్రలో నెలకొన్న పరిస్థితులను పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తున్నపుడు ఆసక్తికర అంశాలు తెరపైకి వస్తున్నాయి. మహారాష్ట్రలో ఉన్న భిన్న రాజకీయ పరిస్థితుల వల్ల ఒక్కో ప్రాంతంలో ఒక్కో పార్టీ బలంగా ఉండటంతో ఏ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం వచ్చే అవకాశాలు లేవు. అందుకే, ప్రధాన పార్టీలు కూటములుగా తలపడుతున్నాయి. 1995 తర్వాత ఇక్కడ కాం గ్రెస్ పార్టీ ప్రాబల్యం తగ్గడం ప్రారంభమైంది. 1999 నుంచి 2009 మధ్య జరిగిన మూడు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, శరద్ పవార్ నేతృత్వంలోని నేషనల్ కాంగ్రెస్ పార్టీ కలిసి వరుసగా మూడు పర్యాయాలు బీజేపీ-శివసేన కూ టమిని ఓడించి అధికారంలోకి వచ్చింది. అ యితే, 2014 ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానా లు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించడంతో కాంగ్రెస్ పార్టీ పతనం మొదలైంది. మ రోవైపు తన భాగస్వామి ఎన్సీపీ కూడా పలు సంప్రదాయ సామాజిక వర్గాల్లో మద్దతు కోల్పోవడంతో ఈ కూటమి అధికారానికి దూరమైంది. బీజేపీ, శివసేన కలిసి పోటీ చేసి 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 42 శాతం ఓట్లు సాధించాయి. అయితే ఫలితాల తర్వాత ప్రభుత్వ ఏర్పాటులో భాగంగా పొత్తు ధర్మం ప్రకారం ముఖ్యమంత్రి పీఠాన్ని రెండున్నరేండ్లు ఇస్తామని చెప్పిన బీజేపీ మాట తప్పుతున్నదని ఆరోపిస్తూ బీజేపీతో శివసేన తెగదెంపులు చేసుకున్నది. అదే క్రమంలో కాంగ్రెస్, ఎన్సీపీలతో చేతులు కలిపి ఉద్ధవ్ ఠాక్రే ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్‌తో చేతులు కలపడంతో ఉద్ధవ్ ఠాక్రే సిద్ధాంతాలు ఆయన తండ్రి బాలాసాహెబ్ ఠాక్రే కంటే భిన్నమైనవని తేలింది. 2017 బీఎంసీ ఎన్నికల్లో ఉద్ధవ్ ఠాక్రే శివసేన తరఫున ముస్లిం అభ్యర్థులను కూడా బరిలోకి దించింది. అందులో ఇద్దరు గెలిచారు కూడా! శివసేన 2019లో కాంగ్రెస్, ఎన్సీపీలతో చేతులు కలిపిన తర్వాత ఉద్ధవ్ ఠాక్రే సిద్ధాంతాల మీద మరింత స్పష్టత ఏర్పడింది. ఉద్ధవ్ ఠాక్రే, ఆయన కుమారుడు ఆదిత్య ఠాక్రే ఇద్దరూ బాలాసాహెబ్ శివసేన సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తూ 2022 జూన్‌లో ఆ పార్టీ నాయకుడు ఏక్‌నాథ్ షిండే రెబెల్ ఎమ్మెల్యేలతో శివసేనను చీల్చి బీజేపీతో చేతులు కలిపారు. నెల రోజుల తర్వాత అజిత్ పవార్ కూడా ఎన్సీపీని చీల్చి బీజేపీ పంచన చేరడంతో మహా వికాస్ అఘాడి ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే కుర్చీ దిగిపోయారు. ఆ సమయంలో ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రి కాగా, ఫడ్నవీస్ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఏక్‌నాథ్ షిండే శివసేన పార్టీని కూడా హస్తగతం చేసుకున్నారు. అజిత్ పవార్ కూడా ఎన్సీపీని చీల్చి తమదే అసలు ఎన్సీపీ అని ప్రకటించుకున్నారు. నాయకులు అధికారం కోసం పార్టీలను చీ ల్చడం ప్రజలకు మాత్రం నచ్చలేదని 2024 లోక్‌సభ ఎన్నికల్లో స్పష్టమైంది. ఈ ఎన్నికల్లో చీలికలకు కారణమైన బీజేపీ, షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీల మీద తమ అసంతృప్తిని చూపించారు. ఉద్ధవ్ ఠాక్రే శివసేన తమ పార్టీ బలంగా ఉన్న 21 ఎంపీ స్థానాల్లో పోటీ చేసిం ది. కాంగ్రెస్ పటిష్ఠంగా ఉన్న విదర్భ, మరఠ్వాడా ప్రాంతాల్లోని 17 సీట్లలో పోటీ చేసింది. ఉత్తర, పశ్చిమ మహారాష్ట్రల్లో బలంగా ఉన్న 10 స్థానాల్లో శరద్‌పవార్ ఎన్సీపీ పోటీ చేసింది. మహారాష్ట్ర రాజకీయాలు మరాఠాల ఆధిపత్యానికి ప్రసిద్ధి. మహారాష్ట్రలో ఈసారి గెలిచిన ఎంపీల్లో సగం మంది మరాఠా కులం వాళ్లే! మరాఠా రిజర్వేషన్ల ఉద్యమంతో అన్ని పార్టీలూ మరాఠాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయి. అయితే, ఈ రిజర్వేషన్లపై బీజేపీ ధోరణి ఎన్డీయే కూటమికి ప్రతికూలంగా మారింది. మరోవైపు ముంబై, కొంకణ్, ఠాణే ప్రాంతాల్లో షిండే శివసేన ప్రభావం బలంగా ఉండటం వల్ల బీజేపీకి ఓటమి తప్పింది. మహారాష్ట్ర ఆర్థికంగా బలమైన రాష్ట్రంగా ఎప్పుడూ వార్తల్లో ఉంటుంది. అయితే, నిరుపేదలకు, కింది కులాలకు సరైన న్యాయం జరగలేదని ఆ వర్గాలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై తీ వ్ర అసంతృప్తిగా ఉన్నాయి. దీంతో లోక్‌సభ ఎ న్నికల్లో భంగపాటు తర్వాత మహాయుతి అ సెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పలు ఆకర్షణీయ పథకాలను ప్రకటించింది. ఐదు నెలల కింద పార్లమెంట్ ఎన్నికల్లో మహాయుతికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన రాష్ట్ర ఓటర్లు ఈ పథకాలపై ఎలా స్పందిస్తారో? అంతే కాకుండా ఈ ఎన్నికల అనంతరం అసలైన శివసేన ఎవరిదో? అసలైన ఎన్సీపీ ఏదో? తేలడం ఖాయం!

# అధికారంలో ఉండగా బాధితులు కానరాలేదా

**ఏనాడైనా ఎవరినూనా పరామర్శించావా**

**జగన్ గుంటూరు పర్యటనలపై ఆలపాటి విమర్శలు**

**జగన్ శవ రాజకీయాలు మానాలన్న గల్లా మాధవి**

గుంటూరు : ముఖ్యమంత్రిగా ఉండగా జగన్ ఏనాడైనా పరామర్శలకు వెళ్లారా అంటూ మాజీ మంత్రి ఆలపాటి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గుంటూరు పర్యటనపై ఆలపాటి బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తాడేపల్లి ప్యాలెస్ పక్కనే జరిగిన అత్యాచారం పై కనీసం నోరు మెదపలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక నీ బాబాయి హత్య గురించి నోరు విప్పలేదు. నేరపూరిత ఆలోచనలతో కూడిన పాలన జగన్ ఐదేళ్లు చేశారు. దళితులు, మైనార్టీలు, బీసీలు హత్యకు గురైనప్పుడు ఎప్పుడైనా జగన్ పరామర్శించారా. పరామర్శల పేరుతో రాజకీయంగా మాపై బురజ జల్లుతున్నారని అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరద బాధితులకు జగన్ ప్రకటించిన రూ.కోటి సాయం ఎక్కడ ఇచ్చారని ప్రశ్నించారు. మరి ఇప్పుడైనా ప్రకటించిన రూ.10 లక్షల సాయం జగన్ ఇస్తారా అంటూ నిలదీశారు. సహనపై దాడి చేసిన నవీన్ తల్లి తమ కుటుంబం వైసీపీలో ఉందని చెప్పిందన్నారు. కానీ జగన్ మాత్రం నిందితుడిని టీడీపీ వ్యక్తి అని అసత్యాలు చెప్పారన్నారు. ఎవరితోనో ఫొటోలు దిగితే తమ పార్టీ వాళ్లు అయిపోతారా అంటూ మండిపడ్డారు. రౌడీయుజాన్ని, అరాచకాలు, మహిళలపై దాడులకు పాల్పడిన వారిని క్షమించమమని అన్నారు. జగన్మోహన్ రెడ్డి జులుం ప్రదర్శించాలని చూస్తే కుదరదంటూ మాజీ మంత్రి ఆలపాటి రాజా స్పష్టం చేశారు. వైఎస్ జగన్‌పై ఎమ్మెల్యే గల్లా మాధవి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నాలుగు నెలలకే కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ శవం దొరికితే అక్కడకు వెళ్లి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. పిచ్చోడు చేతిలో రాయి ఉన్నట్లు కూటమి ప్రభుత్వంపై విమర్శిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలు, ఆడపిల్లల భద్రత విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తోందని వెల్లడించారు. హోంమంత్రి నేరుగా వెళ్లి బాధితులను పరామర్శించి పరిహారం అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వంపై బురద జల్లటం కోసమే మీతో పాటు మీ పార్టీ నేతలు పని చేస్తున్నారు. 11 మంది ఎమ్మెల్యేలు గెలిచిన చోట ఏం చేస్తున్నారో చెప్పాలి. దేవుడు పై నుంచి చూస్తున్నారని జగన్ అంటారు... భగవంతుడు చూశారు కాబట్టే మీకు 11 సీట్లు ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలా శవాల చుట్టూ రాజకీయం చేయటం హాస్యాస్పదమన్నారు. జగన్ ఈసారి శవ రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే గల్లా మాధవి హెచ్చరించారు.


# తిరుమలలో టిక్కెట్ల దందా వ్యవహారం

**కలకలం రేపుతున్న దళారీల దందా**

తిరుమల : తిరుమల వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్ల దుర్వినియోగం తీవ్ర వివాదాస్పదమైంది. బ్లాక్‌లో వీఐపీ దర్శన టికెట్లు అమ్ముకుంటున్నారని ఇప్పటికే తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి.. ఇప్పటికే.. పలువురు ప్రజాప్రతినిధుల పేరిట విఐపి బ్రేక్ దర్శనం ఇప్పిస్తామని.. దళారులు భక్తుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ పోలీసులకు చిక్కిన విషయం తెలిసిందే.. ఇటీవల ఇదే విషయంలో ఏపీకి చెందిన ఓ ఎమ్మెల్సీ పై కూడా కేసు నమోదైంది.. బ్రేక్ టికెట్ల పేరిట డబ్బులు వసూలు చేసినట్లు ఆమెపై కేసు నమోదైంది. ఈ తరుణంలోనే ఓ రాష్ట్రానికి చెందిన సీఎం పేరుతో ఏకంగా.. ఆయన లెటర్ హెడ్ తో వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లను అమ్మేందుకు ప్రయత్నించి ఓ దళారీ అడ్డంగా బుక్కయ్యాడు. పాండిచ్చేరి సీఎం లేఖ ద్వారా విఐపి బ్రేక్ దర్శనం టికెట్లను ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేస్తున్న దళారికి తిరుమల పోలీసులు అతనికి దిమ్మతిరిగేలా చెక్ పెట్టారు. పుదుచ్చేరి సీఎం లేఖ ద్వారా వీఐపీ బ్రేక్ టికెట్లను విక్రయిస్తుండగా దళారీ బద్మనాభం అలియాస్ భరత్ ను తిరుమల టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పద్మనాభం ఈ నెల 21 న నెల్లూరుకు చెందిన ఐదుగురు భక్తులకు విఐపి బ్రేక్ దర్శనం ఇప్పిస్తానని రూ. 23 వేలు తీసుకున్నాడు.. విఐపి దర్శనం టికెట్స్ కాకుండా రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను ఇప్పించాడు. విఐపి దర్శనం టికెట్లు రాకపోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని నెల్లూరుకు చెందిన భక్తుడు విజయ్ కుమార్.. డిమాండ్ చేశారు. డబ్బులు తిరిగి ఇచ్చేందుకు బద్మనాభం నిరాకరించడంతో విజయ్ కుమార్ టిటిడి విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు.

# సత్యనిష్ఠే..ఏకైక మార్గం

‘భావనమే’ జీవనం. జీవ దేహం కేవలం ఒక ఉపకరణం. ఇంద్రియ గ్రహణం, ప్రజ్ఞ, ఉద్వేగాలు, అభ్యాసం, అస్తిత్వరూపం, నిర్ణయాలు, పట్టుదల, అనుభూతి విస్తృతి.. అన్నీ భావప్రపంచమే. అయితే .. ఈ భావప్రపంచం సత్య, శాంత, స్పష్ట సమర్థతతో, సుసంస్కారంతో సాగాలంటే.. శరీరం సంతులిత సమర్థతతో పనిచేస్తూ ఆరోగ్యంగా ఉండటం అత్యవసరం. కానీ, తగినంత ఆరోగ్యంగా ఉన్నవారిలో కూడా చాలావరకు భావప్రపంచం సమర్థతతో పనిచేయకపోవడం కీలకమైన సమస్య. అందులోనూ అధికారం, ధనం, విద్య (మేధస్సు) ఉన్నవారిలో ఈ దోషం ఉండటం సమాజానికి ప్రబలమైన సమస్య. భావప్రపంచాన్ని సంస్కారబలంతో నడుపగలిగింది సదా ‘సత్యనిష్ఠ’. సత్యజీవనం.. విద్య. అసత్య జీవనం.. అవిద్య. దైనందిన మానవ జీవనం సత్యాసత్యాల ‘మిశ్రమం’. ‘సమానతా భావమయమైన’ సరళజీవనం, సమష్టి శాంతి, నిర్భయత, ఆరోగ్యం, కృషి, పరస్పర ఆదరణ, ఆధ్యాత్మిక సాధన, సంతృప్తి, ఆనందానుభవం ఇవన్నీ అనివార్యంగా సత్యాన్ని ఆశ్రయించి సాగుతుంటాయి. ‘ఆధిక్యతాభావమయమైన’ సంపద్గత జీవనం, కాంక్ష , ప్రకృతిశోషణ, ఘర్షణ, హననం, ఆక్రమణ, ప్రాణనష్టం, భయం ఇవి అసత్యాన్ని ఆశ్రయించి సాగుతాయి.



ఆధ్యాత్మికం

# గంజాయి, మత్తు పదార్థాలు ఎవరైనా సేవించిన విక్రయించిన కఠినమైన చర్యలు

**- మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిపైన కఠినమైన చర్యలు - గ్రామంలోని యువత గంజాయి మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బీ.రాజు**







**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బీ.రాజు, రామగిరి ఎస్సై చంద్ర కుమార్ , మంథని ఎస్ఐ డి రమేష్ , ముత్తారం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో మంథని సర్కిల్లోని పోలీస్ సిబ్బందితో కార్టన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది .గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామంలోని స్థితిగతులను అడిగి తెలుసుకోవడం జరిగింది అంతేకాకుండా సరైన పత్రాలు లేనటువంటి ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిపైన చాలాన్లు వేయడం జరిగింది. గ్రామంలోని యువత గంజాయి మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల కలిగే అనర్థాల గురించి వివరించి చెప్పడం జరిగింది . గంజాయి, మత్తు పదార్థాలు ఎవరైనా సేవించిన విక్రయించిన వారి వివరాలను పోలీసు వారికి చేరవేయాలని చెప్పడం జరిగింది. మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిపైన కూడా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని చెప్పడం జరిగింది. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించడం జరిగింది. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి కేసుల్లో ఇరుక్కొని తమ భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని సూచించారు.అంతేకాకుండా సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. మీకు తెలియని ఏదైనా ఫోన్ నెంబర్ నుండి కాల్స్ కానీ మెసేజ్ కానీ వచ్చి మిమ్మల్ని ఏవైనా ప్రలోభాలకు గురి చేసిన వెంటనే మీరు 1930 నెంబర్ కు కాల్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని సూచించడం జరిగింది.సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఎవరైనా అనుచిత పోస్టులు పెట్టిన అట్టి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని చెప్పడం జరిగింది. గ్రామంలో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడిన అట్టి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని చెప్పడం జరిగింది. మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించడం జరిగింది. మీకు ఎటువంటి సమాచారం తెలిసిన తక్షణమే 100 నెంబర్ కు కాల్ చేసి పోలీస్ వారి సహాయం తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్సై చంద్ర కుమార్ , మంథని ఎస్ఐ డి రమేష్ , ముత్తారం ఎస్సై నరేష్,మంథని సర్కిల్లోని పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన దినసరి కూలి



**కరీంనగర్ టౌన్, అక్టోబర్23(ది క్రైమ్ న్యూస్):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలోని పరేడ్ గ్రౌండు నందు ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో, కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన కోతి శ్రీనివాస్ (27) పాల్గొని రక్తదానం చేసారు. అయితే చేపలు పట్టుట , దినసరి కూలిగా గల శ్రీనివాస్ తన భార్య(24) ఇద్దరు పిల్లలు అయిన కొడుకు ప్రియాన్స్ (5), కూతురు ఆద్య (1) లతో సహా కుటుంబ సమేతంగా గన్నేరువరం నుండి కరీంనగర్ పోలీసు కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి చేరుకొని స్వచ్ఛందంగా రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. విషయం తెలుసుకున్న కరీంనగర్ పోలీసు కమీషనర్ అభిషేక్ మొహంతి వారిని తన కార్యాలయానికి పిలిపించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. పోలీసు కమీషనర్ వెంట రిజర్వు ఇన్స్పెక్టర్ సంక్షేమం శ్రీధర్ రెడ్డి వున్నారు.

# మత్స్యకారులకు న్యాయం జరిగేలా చూడాలని మంత్రికి వినతి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** మంథని నియోజకవర్గం లోని ప్రతి ఒక్క మత్స్యకారునికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పెద్దపల్లి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పూతర వేణి క్రాంతి కుమార్ వినతి పత్రం సమర్పించారు. హైదరాబాదులోని సచివాలయంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసి మంతి నియోజకవర్గంలో మత్స్యకారులకు జరుగుతున్న సమస్యలపై మంత్రికి శ్రీధర్ బాబుకు వివరించారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దీనికిగాను మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు క్రాంతి కుమార్ తెలిపారు.

# కూకట్‌పల్లిలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్న ఈటెల వ్యాఖ్యలకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి: బండి రమేష్



**కూకట్ పల్లి అక్టోబర్ 23 (ది క్రైమ్ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గతంలో మల్కాజి గిరి నియోజకవర్గం ఎంపీ గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని చూసి సీఎం గా ఆయనకు తెలంగాణ ప్రజలు ప్రమోషన్ ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్న మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలకు ఎమ్మెల్యే కృష్ణారావు సమాధానం చెప్పాలని బండి రమేష్ డిమాండ్ చేసారు. గత పది ఏళ్లలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో పదివేల కోట్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దానని, నియోజకవర్గాన్ని బంగారంగా తీర్చి దిద్దానని స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు కథలు కథలుగా చెబుతాడని అయితే ఇలాంటి అభివృద్ధి ఈటెల రాజేందర్ కు కనిపించకపోవడం హాస్యాస్పదమన్నారు. మాట్లాడితే నియోజకవర్గంలో 90 శాతం పనులు పూర్తి చేసామని బ్రిడ్జిలు కట్టాం, నాళాల మీద కల్వర్టులు కట్టాం సిమెంట్ రోడ్లు వేసాం పార్కులు సు%శీ%దరీకరణ చేసామంటూ కృష్ణారావు మహా గొప్పలు చెప్పుకుంటాడని బండి రమేష్ ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేశాం అంటూ చెప్పిందే చెప్పి పదేళ్ల తర్వాత కూడా మళ్లీ పనులు తానే చేస్తున్నట్టు చెప్తూనే ఉన్నాడు. నియోజకవర్గంలో ఇంత గొప్పగా అభివృద్ధి జరిగితే ఎంపీ ఈటెల మాత్రం అభివృద్ధి ఏమాత్రం జరగలేదని అంటున్నారని, దీనికి కృష్ణారావు ఖచ్చితంగా సమాధానం చెప్పి తీరాలని, తను తెచ్చిన పదివేల కోట్ల రూపాయలు ఎక్కడ ఏ పనులకు కేటాయించారో లెక్క చెప్పాల్సి ఉందని రమేష్ అన్నారు. ప్రస్తుత ఎంపీ అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా కూడా ఉన్నారని మంత్రిగా ఆయన ఎంత అభివృద్ధి చేశారు ఆయన కూడా సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి చేసిన పనులతోనే ఆయనకు తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రిగా ప్రమోషన్ ఇచ్చారని రమేష్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించి ఇవ్వడం చేతగాక చేతులెత్తేసిన దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్, ఇళ్లు, రేషన్ కార్డులు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలను లబ్ధిదారులకు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఆయా పథకాల్లో లబ్ధిదారులు ఎంతమందో గత పాలకులు చెప్పాలన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, ఎంపీలు కూడా చాలా కాలంగా రాజకీయాల్లో ఉన్నారని వారి నియోజకవర్గాల్లో వారు చేసిన అభివృద్ధి ఏ పాటిదో వాళ్లే చెప్పాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కూకట్‌పల్లి నియోజకవర్గంలో పాలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని బండి రమేష్ తెలిపారు. నియోజకవర్గంలో వరద ముంపుకు గురవుతున్న అల్లాపూర్ ప్రాంతాన్ని రక్షించేందుకు 27 కోట్లతో సున్నం చెరువు నుండి కాముని చెరువు వరకు నాలాను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కైతలాపూర్ నుండి రెయిన్బో విస్టా వరకు రోడ్డు అభివృద్ధి పనులు, పీజీ కాలేజీ ఏర్పాటు, జేఎన్టీయూ నుండి హైటెక్ సిటీ వరకు స్కై బస్ వంటి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల కేవలం ఆరు నెలల వ్యవధిలో జరిగిన ఎంపి ఎన్నికల్లో సుమారు 22 వేల ఓట్లను కాంగ్రెస్ పార్టీ పెంచుకోగలిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ%శీ% విషయంలో తమకు ఎవరు చెప్పాల్సిన అవసరం లేదని రమేష్ అన్నారు. అవి నిరంతరం కొనసాగుతాయన్నారు.

# ఆన్లైన్ మోసాలకు గురి కావొద్దు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** ఆన్లైన్ మోసాలకు ప్రజలు గురికా వద్దని షీటీ ఇన్చార్జి ఏఎస్ఐ మల్లన్న షీ టీం బాధ్యురాలు స్నేహలతలు అన్నారు. బుధవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ ఏ ఎస్ ఐ మల్లన్న ఆధ్వర్యంలో ధర్మారం లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది సురేష్, భోరోసా కో ఆర్డినేటర్ అశ్రీత సిబ్బందికి అస్మా, ప్రిన్సిపాల్ అనంత రామకృష్ణ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలతో పాటు న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించాలని ఈనెల 25న సీఎండీ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామని తెలియజేశారు. ఈ రోజు మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు చేసి పర్మినెంట్ చేస్తామని ఇంకా తదితర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది అని అనారు. పది మాసాలు గడుస్తున్న కార్మికుల పట్ల ఎలాంటి వైఖరి గాని నిర్ణయం కానీ తీసుకోకపోవడం బాధాకరమని కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కారం కొరకు ఈనెల 25న చేపట్టబోయే చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులంతా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్మికులు చిప్పకుర్తి చందు ,సింగారపు గట్టయ్య ,ఎడ్లపల్లి రాజయ్య పోచమ్మ ,భాగ్య తదితరులు, పాల్గొన్నారు..



# 'కాకాటి' కి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఘనంగా సన్మానం...



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ శాంతినగర్ 14 వ వార్డు కు చెందిన కాకాటి వినోద్ కుమార్ నీ ఖమ్మం, నల్గొండ, వరంగల్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హైదరాబాదులో జరిగిన తీన్మార్ మల్లన్న టీం ఆత్మీయ సమయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, 2019 నుండి ఇప్పటివరకు తన వెంటే ఉంటూ తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన కాకాటి వినోద్ కుమార్ ని సన్మానించడం చాలా ఆనందంగా ఉందని. ఏదైనా పని చెప్తే తక్షణమే నెరవేర్చి. కరోనా టైంలో కూడా ఎంతో మందికి ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు, భోజనాలు పంపిణీ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తల రాస్తూ గత ప్రభుత్వాన్ని నిలదీసిన వ్యక్తి వినోద్ కుమార్ అని తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, పెదప్రోలు కోటేశ్వరరావు, బొర్రా ప్రశాంత్, ప్రకాష్, సింగర్ రవి, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపీఠం అవార్డులకు దరఖాస్తులు



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ధర్మపీఠం విశ్వ మానవ వికాస కేంద్రం ఆధ్వర్యంలో డిజిటల్, పత్రిక, ప్రింట్ మీడియా, సోషల్ మీడియా, యుట్యూబ్ రంగాల్లో విశేష కృషిచేస్తున్న జర్ణలిష్టులు, ఎడిటర్లకు అవార్డులు జిల్లాల వారిగా ఇవ్వనున్నట్లు కూచన మల్లయ్య మహర్షి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మానవీయ కోణంలో ఆలోచింపజేసే సమాజ ప్రయోజనాలే పరమావధిగా వార్త కథనాలు రాసి ప్రచురించిన, సోషల్ మీడియా యూ ట్యూబ్ లో ప్రసారం అయిన కథనాలకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందిస్తామన్నారు. ధర్మపీఠం అవార్డులను తెలంగాణలోని ముప్పై మూడు జిల్లాల నుంచి ఒక్కొక్కరికి ఉత్తమ ప్రశంస పత్రం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎలాంటి ఫీజు లేదని ఆసక్తి కలవారు వారి వివరాలు 7095026350 వాట్ఫ్ నంబర్ కు పంపించాలని, నేరుగా సంప్రదించవచ్చని సూచించారు.

# ప్రభుత్వ భూములపై కన్నేసారు

- పేదలకు దక్కాల్సిన భూములపై పెద్దల కన్ను
- కోట్లు విలువ చేసే భూములను మింగేయాలని చూస్తున్నారా..!!

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పేద ప్రజలకు న్యాయంగా దక్కాల్సిన ప్రభుత్వ భూములపై పెద్దల కన్ను పడుతోందని, ప్రభుత్వ భూముల సమగ్ర సర్వే చేయాలని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ పలుమార్లు ఆదేశాలు జారీ చేసిన, కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములను కాజేయాలని చూస్తూ సమగ్ర సర్వే జరగకుండా మండలంలోని ఓ పెద్ద నాయకుడు అడ్డుపడుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామ శివారు ప్రభుత్వ భూములపై ఓ బలమైన నాయకుని కన్ను పడినట్టు మండలంలో గుసగుసలు మొదలయ్యాయి. ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ ప్రభుత్వ భూముల సర్వే చేయకుండా ఆపేది ఎవరు.? అసెంబ్లీ ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి మండలంలోని ప్రభుత్వ భూమి సర్వే చేసి రిపోర్టును ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పలుమార్లు ఆదేశించారు. అయినా ఇప్పటికీ సర్వే జరగడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ భూముల సమగ్ర సర్వేకు అడ్డు పడేది ఎవరని బలమైన వాదనలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేద ప్రజలకు భూ పంపిణీ చేస్తానని ఇచ్చిన మాట కోసం సంబంధిత



రెవెన్యూ అధికారులను ధర్మారం మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించి పేదలకు భూ పంపిణీ చేసే విధంగా అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే కానీ నర్సింగాపూర్ గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిని ఓ బలమైన నాయకుడు ఆక్రమించుకొని కంచవేసి పాక వేయాలని చూస్తున్నట్టు ప్రజల్లో గుసగుసలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ విప్ చొరవతో కిసిలాటపల్లి గ్రామం నుండి మల్లాపూర్ ఎక్స్ రోడ్ వరకు 8 కోట్ల తో బీటీ రోడ్డుకు అనుమతులు వచ్చినట్టు చర్చ మొదలయ్యింది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆ నాయకుడు అన్ని విధాల సౌకర్యంగా ఉంటుందని దురాలోచనతోనే ఇక్కడ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి కాజేయాలని చూస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే

**ప్రభుత్వ భూముల సమగ్ర సర్వే చేయకుండా ఆపేది ఎవరు..? భూమి కాజేయాలని చూస్తున్న నాయకుడు ఎవరు..?**

కోట్లు విలువ చేసే భూమి ఆ నాయకుడికి చెందుతుందని, మరి గత కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలు చేసిన రాస్తారోకాలు ధర్నాలు భూ పోరాటాలు చేసి ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నా భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ చేసే విధంగా ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్ద మనసుతో అందరికీ న్యాయం చేసే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## పాఠశాలలో టూ.టౌన్ పోలీసుల ఓపెన్ హౌస్









**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** స్థానిక స్పందన మోడల్ స్కూల్లో బుధవారం గోదావరిఖని రెండవ పట్టణ పోలీసులు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.ప్రసాద్ రావు పోలీసులు వినియోగించే ఆయుధాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. పోలీస్ స్టేషన్ లో పోలీసులకు ఎన్ని రకాల డ్యూటీలు ఉంటాయి, వీధుల నిర్వాహణలో అనుసరించాల్సిన విధానాలు తదితర విషయాలను వివరించారు. అలాగే స్టేషన్ హౌస్ ఆఫీసర్ వినియోగించే 9 ఎం.ఎం పిస్టల్ గురించి తెలిపారు. సైబర్ నేరాల బారినపడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సీఐ ప్రసాద్ రావు విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు వెంకటకృష్ణ, సోనియా,హెడ్‌కానిస్టేబుల్ కృష్ణారెడ్డి,కానిస్టేబుల్స్ భార్గవ్, కనకయ్య, రాజయ్య, పాఠశాల కరస్పాండెంట్ ఓదెలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడా రంగానికి బడ్జెట్లో అధిక కేటాయింపులు

## - ఎమ్మెల్యే విజయ రమణారావు








**సుల్తానాబాద్, అక్టోబర్ 23( ది క్రైమ్ న్యూస్):** క్రీడా పోటీల్లో గెలుపు ఓటముల కంటే నైపుణ్యతను పెంపొందించుకోవడమే ప్రధానమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ మహాత్మా జ్యోతిబా పూలే విద్యాలయంలో బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యాలయాల క్రీడోత్సవాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్టూడెంట్స్, క్రీడాకారులు నైపుణ్యత పై దృష్టి పెట్టి రాణించాలన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగానికి బడ్జెట్లో అధిక నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే సీఎం కప్ - 2024 నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఒలంపిక్స్ లో, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ఖ్యాతిని క్రీడారంగంలో చాటేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని చెప్పారు. సుల్తానాబాద్ మండలం క్రీడలకు పుట్టినిల్లు అని, ఇలాంటి ప్రాంతంలో ఎంజెపి విద్యాలయాల ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడోత్సవాలను నిర్వహించడం అభినందనీయమని, తమకెంతో గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడాకారులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని , వారికి తగిన ప్రోత్సాహం అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జే.రాజేశం, ఎంజెపి విద్యాలయాల జిల్లా కన్వీనర్ మణిదీప్తి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, చిలుక సతీష్, జానీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు ని ప్రిన్సిపాల్ మెమొంటో సత్కరించారు. క్రీడాకారుల మార్చ్ ఫాస్ట్ ఆకట్టుకుంది. చిన్నారులు గీసిన విజయ రమణారావు గారి చిత్ర పటాన్ని ఈ సందర్భంగా ఆయనకు బహుకరించారు. ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ క్రీడల్లో అండర్ 17 బాలుర వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, టెన్నిస్, క్యారం, షటిల్, చెస్ తో పాటు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు .

## కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్...



**కరీంనగర్ టౌన్, అక్టోబర్23(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ ప్రజా సమస్యలపై మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ ని కలిసేందుకు వెళ్లిన మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ ను అవమానించిన సంఘటనపై త్వరితగతిన విచారణ జరిపి తనకు తగిన న్యాయం చేయాలని కోరుతూ న్యాయవాది జక్కనపల్లి గణేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వినతి పత్రం సమర్పించారు. 44వ డివిజన్ కి తన భార్యా మెండి శ్రీలత ప్రాతినిథ్యం వహిస్తుందని, అభివృద్ధి నిధుల విషయమై నగర మేయర్ సునీల్ రావుని ప్రశ్నించగా తనను సైతం అవమానించారని తెలిపారు. ఈ రెండు సంఘటనలపై తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయగా, విచారణకు ఆదేశించారని, తాము ఫిర్యాదు చేసిన వ్యక్తుల ఫోటో కాల్ దృష్టిలో పెట్టుకోకుండా, పూర్తిస్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపి నివేదిక పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ క్లబ్ అధ్యక్షులు కుమార్, బ్రాహ్మణపల్లి యుగంధర్, మహమ్మద్ జమీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన పెద్దపల్లి ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, అక్టోబర్ 23( ది క్రైమ్ న్యూస్):** ప్రస్తుత సీజన్ వడ్లను కొనుగోలు సందర్భంగా ఎక్కడైనా కటింగ్ చేస్తే తాను అక్కడికి వచ్చి వాడతానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు సెంటర్ ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం కటింగ్ అనే పదానికే తావు ఇవ్వనని స్పష్టం చేశారు. ప్రస్తుత సీజన్ లో సన్న రకాలకు వరికి కట్టింగ్ లేకుండా క్వింటాలకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు విషయంలో ఎలాంటి సందేహాలకు తావివ్వకూడదని, పరిమితం లేకుండా ఎన్ని క్వింటాళ్ల సన్న వడ్లు అమ్మినప్పటికీ అమ్మిన మొత్తానికి వారికి బోనస్ చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో రుణమాఫీ చేయని బీఆర్ఎస్ పార్టీ నేతలు రైతుల్లో కావాలని అపోహలు సృష్టిస్తున్నారని చెప్పారు. వచ్చే యాసంగి నుండి రైతు భరోసా క్వింటాలుకు రూ. 7,500 చెల్లించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ శ్రీ మాల, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నేతలు మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, చిలుక సతీష్, పలువురు నాయకులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను కలిసిన గౌడ సంఘం రాష్ట్ర కమిటీ

- గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
-పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అన్నయ్య గౌడ్



**సుల్తానాబాద్, అక్టోబర్ 23( ది క్రైమ్ న్యూస్ ):** గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని నూతనంగా నియామకమైన పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. బుధవారం సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశరాములు గౌడ్ ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు అన్నయ్య గౌడును తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షులు పరశురాములు గౌడ్ ,వ్యవస్థాపక సభ్యులు సారయ్య గౌడ్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు పడాల కొమురయ్య కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకరయ్యలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుండి కష్టపడి ఎదిగిన గౌడ సామాజిక వర్గానికి చెందిన అంతటి అన్నయ్య గౌడు కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఇవ్వడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర ,జిల్లా గౌడ సంఘం నాయకులు, కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాల గీత కార్మికుల అధ్యక్షులు పెద్ద ఎత్తున అన్నయ్యగౌడ్ ను కలిసి గీత కార్మికుల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లే పరిష్కారం అయ్యే విధంగా చూడాలని కోరారు.

## అల్ఫోర్స్ విద్యార్థులు బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



**కరీంనగర్ ప్రతినిధి అక్టోబర్ 23 (ది క్రైమ్ న్యూస్):** బ్యాడ్మింటన్ చాలా విశిష్టమైన క్రీడా అని.. విలువైన క్రీడా అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాడ్మింటన్ క్రీడకు ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపుతో పాటు పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారని చెప్పారు. ఈ క్రీడా ద్వారా ప్రత్యేకంగా శారీరక దేహదారుద్యాన్ని పెంపొందించుకోవచ్చని మరియు రోజువరి కార్యకలాపాలను ఎటువంటి అలసట లేకుండా చేసుకోగలుగుతామని చెప్పారు. ఈ క్రీడ పట్ల దృష్టి సారించడానికి పాఠశాలలోని అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేసి చేయూత నిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో జిల్లా కేంద్రంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించినటువంటి యస్. జి.ఎఫ్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి హర్షిత్, 9వ తరగతి, మీనకేతన్, 9వ తరగతి, ప్రసన్నకుమార్, 9వ తరగతి, రవి కార్తిక్, 9వ తరగతి, సుశాంత్, 10వ తరగతి లు అండర్ 17 బాలుర విభాగం, సంజన, 9వ తరగతి, హిరన్య, 10వ తగతి అండర్ 17 బాలికల విభాగం, తనీష్ రెడ్డి, 8వ తరగతి అండర్ 14 బాలుర విభాగం, మేఘన, 8వ తరగతి అండర్ 14 బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి త్వరలో నిర్వహించబోయే పోటీలలో పాల్గొనడం చాలా హర్షించదగ్గ విషయమని తెలుపుతూ విజేతలందరికి పుష్పగుచ్చాలతో పాటు అర్హత పత్రాలు అందజేసి చక్కని ప్రణాళికలను రూపొందిచుకొని అపూర్వ విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో

# ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

## - పోలీస్ కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు

## - రక్తదానం చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్





**కరీంనగర్ టౌన్, అక్టోబర్23(ది క్రైమ్ న్యూస్):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలోని పరేడ్ గ్రౌండు నందు రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కమీషనరేట్ లోని అన్ని విభాగాలకు చెందిన పోలీసు అధికారులతో పాటు కమీషనరేట్ శిక్షణ కేంద్రంలోని శిక్షణ కానిస్టేబుళ్లు సైతం ఇందులో పాల్గొన్నారన్నారు. దాదాపు 200 మంది రక్తదానం చేసారని తెలిపారు. సేకరించిన ఈ రక్తాన్ని కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి అందిస్తామన్నారు . పోలీసులతో పాటు ప్రజలు కూడా వచ్చి స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఎ.లక్ష్మీనారాయణ, అడిషనల్ డీసీపీ ఏ ఆర్ అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసీపీలు విజయ్ కుమార్ , మాధవి , నరేందర్ , వెంకటరమణ, కమిషనరేట్‌లోని ఇన్స్పెక్టర్లు కోటేశ్వర్, విజయకుమార్, జాన్ రెడ్డి, స్వామి, ప్రకాష్ గౌడ్, రిజర్వుఇన్స్పెక్టర్లు రజినీకాంత్, కుమార స్వామి, జానీమియా , శ్రీధర్ రెడ్డి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం సంపూర్ణంగా వినియోగించేలా పటిష్టంగా చర్యలు

## - గతం కంటే వేజ్ రెట్ 20 శాతం పెంచడమే లక్ష్యంగా చర్యలు

## - వంద రోజుల పని దినాలు కల్పించిన కుటుంబాల సంఖ్య పెంచాలి

## - ప్రతి నర్సరీ ద్వారా 12 వేల ఎత్తైన మొక్కలు పెంచాలి

## - ఉపాధి హామీ పనులు పురోగతి పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని సంపూర్ణంగా వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధి హామీ పనులు పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 100 రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న జాబ్ కార్డు కుటుంబాలు తక్కువగా నమోదు అవుతున్నాయని, ప్రస్తుత సంవత్సరం కేవలం 360 మాత్రమే జరిగాయని అన్నారు. మన పనితీరు చాలా తక్కువగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో గత సంవత్సరం కంటే కనీసం 40 శాతం అధికంగా కుటుంబాలకు 100 రోజుల పని ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి కల్పించాలని, దానికి తగిన విధంగా పనులను గుర్తించి గ్రామ సభలను వెంటనే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మన గ్రామంలో సరాసరి వేజ్ 181 కంటే తక్కువ వచ్చే పనులు చేపట్టవద్దని కలెక్టర్ అన్నారు. గ్రామంలో 4,5 లొకేషన్లలో క్వాలిటీ పనులు జరగాలని, ఈ పనులు 100 రోజుల వరకు వండే విధంగా ప్లాన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం కంటే యావరేజ్ వెజ్ కనీసం 20 శాతం పెంచడం లక్ష్యంగా పని చేయాలని అన్నారు. జిల్లాలో జరిగే ఉపాధి హామీ పనులలో నాణ్యత ప్రమాణాలు పెంచాలని, రిజిస్టర్ లను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పనుల అవకతవకల గురించి సోషల్ ఆడిట్ చేయాలని ఫిర్యాదులు వస్తున్నాయని, ఆ సమస్య రాకుండా చూడాలని అన్నారు. భూగర్భ జలాల పెంపు, నీటి వనరుల సంరక్షణ సంబంధించిన పనులు ఉపాధి హామీ కింద చేపట్టాలని అన్నారు. ప్రతి నర్సరీలో 12 వేల మొక్కలు పెంచాలని, ప్లాంటేషన్ సీజన్ సమయానికి కనీసం 80 శాతం ఎత్తయిన నాణ్యత గల మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. గ్రామాలలో నూతన భవనాల నిర్మాణానికి జారీ చేస్తున్న అనుమతుల అనుగుణంగా నూతన మరుగుదొడ్డి (ఐ.హెచ్.హెచ్.ఎస్) నిర్మాణ ప్రతి పాదనలు వచ్చేలా చూడాలని అన్నారు. గ్రామాలలో మల్టీ పర్పస్ వర్కర్ల ద్వారా పారిశుధ్య పనులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఎంపిపి, జడ్పీ దగ్గర కొంత ఫండ్ అందుబాటులో ఉందని, గ్రామాలలో ఏదైనా అత్యవసర పనులు ఉంటే వెంటనే ప్రతిపాదనలు మండల ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కె.రవీందర్, జడ్పీ సీఈవో, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఏ.పి.ఎం , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ‘వ్యవసాయ’ డీలర్లకు దేశీ ధ్రువపత్రాల పంపిణీ



**ఉమ్మడి ఖమ్మం జిల్లా. బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన డీలర్లు తప్పనిసరిగా డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఇన్పుట్ (దేశీ) ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం చుంచుపల్లి మండలం రామవరం రైతు వేదిక నందు ఏడవ బ్యాచ్ దేశీ సభ్యుల ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిధిలో40 మంది వ్యవసాయ, అనుబంధ రంగాల డీలర్లకు దేశీ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. వీరందరూ 48 వారాల పాటు శిక్షణ పూర్తి చేసుకున్నారు. దీనిలో భాగంగా 7వ బ్యాచ్లో జిల్లాలోని 40 మందికి శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వ్యాపారం చేస్తున్న వారికి దేశీ పేరుతో 12 నెలల డిప్లమో కోర్సు నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయశాఖలో పనిచేసిన అనుభవజ్ఞులైన అధికారులు, శాస్త్రవేత్తలతో వారానికి ఒకరోజు చొప్పున (ఆదివారం) 48 వారాల శిక్షణ ఇస్తున్నామన్నారు. వాతావరణ పరిస్థితులు గురించి భూసార పరిరక్షణకు చేపట్టవలసిన చర్యలను, నీటి యాజమాన్యం గురించి సభ్యులకు కలెక్టర్ వివరంగా తెలిపారు. దేశీ సభ్యులు శిక్షణలో నేర్చుకున్న విషయాలను రైతాంగానికి తెలియపరచి సేంద్రీయ పద్ధతుల ద్వారా పంటలు పండించాలని, ఎప్పుడూ ఒకే పంట మీద ఆధారపడకుండా రైతులకు ఎక్కువ ఆదాయం అందించే మునగ, వెదురు, కూరగాయ పంటలైన టమాట, బెండ మరియు దోశ తదితర పంటలను సేంద్రీయ పదార్థాలైన పచ్చి రొట్టె ఎరువులు, బయో ఫెర్టిలైజర్స్ ( జీవన ఎరువులు) ఎక్కువగా వినియోగించి ప్రజలకు ఆరోగ్యమైన పంటలు అందించి తద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని అన్నారు. రసాయన ఎరువులు తగ్గించే విధంగా రైతులను ప్రోత్సహిం చాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధ్రువపత్రాలు అందుకున్న దేశీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతూ సభ్యులకు మునగ సాగు మరియు దాని ద్వారా వచ్చే ఆదాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అగ్రికల్చర్ ఆఫీసర్ డేవిడ్ జయపాల్ దేశి వ్యవసాయ కోర్సు శిక్షకుడు, జి దీపక్ మండల వ్యవసాయ అధికారి జూలూరుపాడు, రాజేశ్వరి మండల వ్యవసాయధికారి చుంచుపల్లి, రంజిత్ టెక్నికల్ అసిస్టెంట్ మరియు డీలర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన ప్రశాంత జీవనానికి క్రీడలు ఎంతో అవసరం

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపులే గురకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 2024-25 జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. దేహదారుఢ్యానికే కాకుండా మానసిక ప్రశాంతకు, మనోల్లాసానికి దోహదపడతాయని, రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో యాంత్రిక జీవనం వైపు పరిగెడుతున్న దైనందిన జీవితంలో క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేసి మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని, ప్రశాంతత, ఆరోగ్యవంతమైన జీవనానికి క్రీడలు అవసరమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, చదువు ఎంత అవసరమో, క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమని, క్రీడల వల్ల క్రమశిక్షణ అలవడుతుందని, క్రమశిక్షణ,పట్టుదలతో సాధన చేస్తే విజయాలను సొంతం చేసుకోవచ్చన్నారు. అయితే ఆటల్లో గెలుపు,ఓటములు సహజమేనని, ఓటమిని హుందాగా స్వీకరించాలని, ప్రతి ఓటమీ మన గెలుపుకు నాంది కావాలన్నారు. ఆరోగ్యకరమైన పోటీలు అవసరమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడల వల్ల మనలో నిబిఢీకృతమైన శక్తిసామర్థ్యాలు బయటకు వస్తాయని అందుకే విద్యార్థులు వ్యాయామంతో పాటు క్రీడలకు కొంత సమయం కేటాయించడమే కాకుండా తమకు ఇష్టమున్న క్రీడల్లో సాధన చేయాలని కోరారు. ఆటపాటలతోపాటు వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులు, యువకులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. వ్యక్తిత్వ వికాసంతోపాటు వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తుందని, గురుకులాల్లో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తున్నదని అన్నారు.ఈ క్రీడా పోటీల్లో జిల్లాలోని 15 గురుకుల పాఠశాల చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.అంజలీ కుమారి,పాఠశాల ప్రధానాచార్యులు సరిత, సంబంధిత అధికారులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గె దామోదర్, పులి కృష్ణ, కుంట రాజేందర్ రావు,తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, ఎస్ కొండల్ రావు, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, నోముల అనిల్, పోలు రమేష్,రాము,మాచర్ల అంజయ్య,ఆశిక్ పాషా,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిపాలన పటిష్టంగా నిర్వహించాలి

**- గ్రామాలలో అనుమతి లేని నిర్మాణాలు జరగకుండ చూడాలి - బసంత్ నగర్ గ్రామంలో కేశోరాం, పన్నూరు గ్రామంలో సింగరేణి ద్వారా వీధి దీపాల ఏర్పాటు - అక్టోబర్ నెలాఖరు నాటికి 80 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలి - 3000 పైచిలుకు జనాభా గల 17 గ్రామ పంచాయతీల పాలన పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని గ్రామాలలో పరిపాలన పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రామగుండం, మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 3000 పైచిలుకు జనాభా గల 17 గ్రామ పంచాయతీల పాలన పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉన్న నిధుల నుంచి పెండింగ్ బకాయిలు పూర్తి స్థాయిలో చెల్లించాలని, బకాయిల చెల్లింపు,తరువాత ఉన్న నిధులు వినియోగిస్తూ గ్రామాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గుర్తించి ప్రత్యేక అధికారుల ద్వారా మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ నిరంతరాయంగా కొనసాగాలని, ప్రతి రోజు ఇంటి నుంచి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ తరలింపు, సెగ్రిగేషన్ షెడ్ వినియోగం పక్కాగా జరగాలని అన్నారు.గ్రామాలలో ఎటువంటి సమస్య ఎదురైన వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు.గ్రామాలలో ఎక్కడా అనుమతులు లేని నిర్మాణాలు జరగడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా 3వ విద్యుత్ వైర్లు ఉన్న పక్షంలో వివరాలను అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సి. ఎస్.ఆర్ .క్రింద బసంత్ నగర్ గ్రామంలో కేశోరాం సిమెంట్, పన్నూరు గ్రామంలో సింగరేణి సంస్థ వీధి దీపాలు, పారిశుధ్య బాధ్యత తీసుకునేలా గ్రామ పంచాయతీ అధికారిచర్యలు తీసుకోవాలనికలెక్టర్ తెలిపారు. అక్టోబర్ నెలాఖరు నాటికిగ్రామాలలో80శాతంపన్నువసూలుపూర్తిచేయాలనికలెక్టర్ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డి.ఎల్.పి. ఓ .లు, ఎం.పి. డి.ఓ.లు, ఎం.పి. ఓ.లు, పంచాయతీ సెక్రటరీ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గింజనూ కొంటాం.. ఎమ్మెల్యే

## - మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్ అక్టోబర్ 23 (ది క్రైమ్ న్యూస్):** రైతులు పండించే ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీ, నుస్తులాపూర్,బాలయ్యపల్లి, మొగిలిపాలెం, పొలంపల్లి, నర్సింగపూర్, మల్లాపూర్, మన్నెంపెల్లి, పోరండ్ల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రైతులు పండించే ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొంటుందన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ విషయంలో ధీమాగా ఉండాలన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడిందని, తరుగు పేరిట రైతులను నట్టేట ముంచిందని ఆయన విమర్శించారు. ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగా ధాన్యం కొనుగోళ్ల ఏర్పాటును వేగవంతం చేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, ఎట్టి పరిస్థితుల్లో దళారులకు అమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి రైతులను కోరారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంకిడి లక్ష్మారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బండారి రమేశ్, ఎస్.కొండల్ రావు, పోలు రాము, పోలు రమేశ్,గడ్డం రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, మాచర్ల అంజయ్య, డి.సంపత్ రెడ్డి, అలువాల కుమార్, కొత్త రాజిరెడ్డి, సిహెచ్ రవి, లింగయ్య, చిట్టిబాబు, సంపత్, మల్లేశం, యాదయ్య, ఆశిక్ పాషా, ఎస్.సమ్మయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు...

## - తేమశాతం తక్కువగా ఉండే విధంగా రైతులు తమ పత్తిని ఆరబోయాలి.
## - ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి రైతు లాభపడే విధంగా సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు
## - ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు వి శ్రీనివాస్...

**జమ్మికుంట అక్టోబర్ 23 (ది క్రైమ్ న్యూస్):** రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డులలో పత్తిని అమ్ముకొని తగిన లాభాలు పొందాలని రైతులు గ్రామాలలోని దళారులను నమ్మి మోసపోవద్దని వరంగల్ ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు వి శ్రీనివాస్ అన్నారు .దక్షిణ భారతదేశంలోని రెండవ అతిపెద్ద కాటన్ మార్కెట్ గా పేరుందిన జమ్మికుంట కాటన్ మార్కెట్ లో బుధవారం నూతన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు .అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు నిత్యం వందలాది గ్రామాల నుండి రైతులు తమ యొక్క పత్తి ఉత్పత్తులను విక్రయించడానికి వస్తున్నారని రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం జమ్మికుంట మార్కెట్ యార్డులో నూతన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకొని అధిక లాభాలు పొందాలని రైతులకు సూచించారు . అకాల వర్షాల వల్ల ,శీతాకాలంలో వచ్చే మంచు ద్వారా పత్తిలో తేమశాతం అధికంగా ఉంటుంది కాబట్టి రైతులు మార్కెట్ యార్డ్ కు పత్తిని తీసుకువచ్చే ముందు తగు జాగ్రత్తలు పాటించి పత్తిలో తేమశాతం తక్కువగా ఉండే విధంగా చూసుకొని మంచి మద్దతు ధర పొందాలని రైతన్నలకు ఆయన తెలిపారు . సీసీఐ కొనుగోలు చేసిన పత్తిని జమ్మికుంట లోని వైభవ్ కాటన్ కార్పొరేషన్ ,వజ్రకల్ప కాటన్ ,లక్ష్మి కాటన్ ,నరసింహ కాటన్ ,సీతారామ కాటన్ ,సరిత కాటన్ ,రాజశ్రీ కాటన్ మిల్లులను కేటాయించినట్టు ఆయన అన్నారు .సీసీఐ కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకి తీసుకొని వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.7,521/-లు పొందగలని ,. తేమ శాతము 8% నుండి 12% మధ్యలో ఉన్న పత్తిని మాత్రమే సి.సి.ఐ. వారు కొనుగోలు చేసే వీలుందని ,12% మించిన పత్తిని సి.సి.ఐ. వారు కొనుగోలు చేయరు కాబట్టి రైతులు నీళ్ళు చల్లిన రంగు మారిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ఇబ్బందులకు గురికా వద్దన్నారు . రైతు గుర్తింపు కొరకు మీరు ఆధార్ కార్డు (జిరాక్స్ కాపి), పట్టాదారు పాసు పుస్తకము కొత్తది (కొత్తది మంజూరి కాని యెడల పాత పుస్తకము) జిరాక్స్ కాపి తీసుకుని రావాలని ,కె.వై.సి. చేయబడినటువంటి బ్యాంకు ఖాతా పుస్తకములోని మొదటి రెండు పేజీలు అనగా మీ పేరు, ఫోటో, ఖాతా నెంబరు, ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ ఇతర వివరములు ఉండే విధముగా జిరాక్స్ కాపీ తప్పకుండా రైతుల వెంట ఉండాలని , పత్తి అమ్ముకునే సమయములో ఆధార్ ప్రమాణికము చేయవలసి ఉన్నందున, బయోమెట్రిక్ వేలిముద్ర ఫోటో తీసుకోవలసి ఉంటుంది. రైతు తప్పనిసరిగా సి.సి.ఐ. కొనుగోలు కేంద్రమునకు రావలసి ఉంటుంది. పత్తి పంట కొనుగోలు ప్రక్రియ ముగిసిన తదుపరి, ఆధార్ అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాకు మాత్రమే సి.సి.ఐ. వారు డబ్బులు జమ చేసే అవకాశం ఉన్నందున ఆధార్ కార్డుతో బ్యాంకు ఖాతా అనుసంధానం కానిచో డబ్బులు జమ చేయబడవు. వాడుకలో ఉన్న బ్యాంకు ఖాతాను సెల్ నెంబరు మీ ఆధార్ అనుసంధానం జరిగినట్లుగా ముందస్తుగానే నిర్ధారణ చేసుకోగలరు.





అనుసంధానం లేనిచో ఆధార్ సెంటర్, బ్యాంకునకు వెళ్ళి ఆధార్ నమోదు చేయించుకోవాలి దీని ద్వారా సీసీఐ కొనుగోలు కేంద్రానికి ,రైతుల మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేకుండా క్రయవిక్రయాలు సజావుగా సాగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు .అంతకుముందు వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన రైతు నల్ల రవీందర్ రెడ్డి కి చెందిన పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేసి వైభవ్ కాటన్ కు తరలించారు .ఈ కార్యక్రమంలో డి. డి. యం వి. పద్మావతి ,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్ , ఆర్. డి. వో రమేష్ బాబు,అర్తిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ,సీసీఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్ , మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం , ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా మార్కెట్ సిబ్బంది ఖరీదు వ్యాపారస్తులు రైతులు, హమాలీ దాడువై కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు



**జమ్మికుంట అక్టోబర్ 23 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానుల అధ్వర్యంలో ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా బాణసంచాలు పేల్చి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ మాట్లాడుతూ మా అభిమాన హీరో జన్మదిన వేడుకలను ప్రభాస్ అభిమానుల నడుమ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివాజీ, మండల ఉపాధ్యక్షుడు రాంప్రసాద్ రెడ్డి, ఇల్లంతకుంట అధ్యక్షుడు అనిల్,రమేష్, సంపత్, లక్ష్మణ్, హరీష్, రవి, వంశీ, కిషోర్, వరుణ్, సుమన్, భాస్కర్, కౌశిక్ మరియు స్థానిక అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాఖ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి.



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని బి ఆర్ ఎస్ నాయకులు కమాన్ పూర్ ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వంశీకి బుధవారం వినతి పత్రం అందజేశారు. అలాగే రోగులకు కావాల్సిన వైద్య పరికరాలు మందులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇదిలా అవస్థలో ఉన్న క్వాటర్లను తొలగించి నూతన కోటల నిర్మించి సిబ్బంది వాటర్లలో ఉండేలా చూడాలని కోరారు. అలాగే 17% ఇంటి అద్దె తీసుకొని స్థానికంగా ఉండకుండా పట్టణ ప్రాంతాల నుండి రావడం జరుగుతుందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే దీనిపై కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ, వాళ్ళు టిఆర్ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్, తోట రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం పట్టివేత

**ముత్తారం.అక్టోబర్.23.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం పోతారం గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యాన్ని రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోతారం గ్రామానికి చెందిన ఓల్లెపు మొగిలి ఇంట్లో అక్రమంగా నిల్వ చేసి విక్రయించడానికి సిద్ధంగా ఉంచిన నాలుగు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని ముత్తారం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ప్రజా బియ్యాన్ని అక్రమంగా నిలువ చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్న ఓల్లెపు మొగిలిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.

## ఉద్యోగ నియామకాలకై సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభం

### - సింగరేణి సీఎండి బలరామ్ ఆదేశాలు



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణిలోని వివిధ ఖాళీలకు నిర్వహించిన ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించి 599 పోస్టుల నియామక ప్రక్రియను రెండు వారాల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎండీ ఎన్.బలరామ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే 300 కారుణ్య నియామక అభ్యర్థులకు నియామక పత్రాల అందచేయాలని, 272 పోస్టులకు ఈ నెల 24న గురువారం నుండి సర్టిఫికేట్ వెరిఫికేషన్ మొదలవుతున్న నేపథ్యంలో ఆయన బుధవారం సంభదిత అధికారులతో హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీలైనంత త్వరగా సర్టిఫికేట్ వెరిఫికేషన్, మెడికల్ పరీక్షలు పూర్తి చేసి, అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 300 మంది కారుణ్య నియామక అభ్యర్థులకు కూడా నియామక పత్రాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది ఎక్స్టర్నల్ పద్ధతిలో నిర్దేశించుకున్న 599 పోస్టులను తొలిసారిగా ఆన్లైన్ పద్ధతిలో అత్యంత పకడ్బందీగా నిర్వహించామని, అలాగే సర్టిఫికేట్ వెరిఫికేషన్ ను కూడా పకడ్బందీగా చేపట్టాలన్నారు. అలాగే ఇంటర్నల్ రిక్రూట్మెంట్ ద్వారా ఖాళీలను గుర్తించి నియామకాలను చేపట్టాలన్నారు. కంపెనీలో పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు చేరుతున్న నేపథ్యంలో వారి సేవలను గనుల్లో సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అదే క్రమంలో కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాల్లో చేరే వారిని, భూ గర్భ గనుల్లో విధులు నిర్వహించేందుకు విధి విధానాలను త్వరగా తయారు చేయాలని స్పష్టం చేశారు. ఇక కంపెనీలో మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా, ఉత్పాదకతను పెంచడానికి అవకాశం ఉంటుందని, ఈ దిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సుదీర్ఘ కాలంగా భూ గర్భ గనుల్లో పని చేస్తున్న సీనియర్ కార్మికులకు పదోన్నతుల్లో ఇబ్బందులు లేకుండా చూడాలని, అలాగే కొన్ని ఏరియాల్లో ఖాళీలు లేకపోవడం వల్ల, కొన్ని విభాగాల్లో కార్మికులకు ప్రమోషన్లు దక్కని విషయంపై అధ్యయనం చేసి తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నూతనంగా ఉద్యోగాల్లో చేరిన కార్మికులు గైర్హాజరు కాకుండా చూసేందుకు అన్ని ఏరియాల్లోనూ కౌన్సిలింగ్ ప్రక్రియను మళ్లీ ప్రారంభించాలన్నారు. ఇంకా ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి భవన్ నుండి జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం (ఐఆర్, పీఎం) శ్రీమతి కవితా నాయుడు, కొత్తగూడెం నుండి జీఎం (వెల్ఫేర్, ఆర్సీ) శామ్యూల్ సుధాకర్, జీఎం (ఎంఎస్) సురేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి రానున్న వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు.ధాన్యం కొనుగోలు నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన గ్రేయిన్ క్యాలిపర్ యంత్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఉమారాణి, డిఆర్డీవో నాగ పద్మజ, తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో బాబు, సివిల్ సప్లై డీటీలు నాగేంద్ర ప్రసాద్, రమేష్, ఇతర అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా “నల్ల పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన” కార్యక్రమం...



**కుత్బుల్లాపూర్, (ది క్రైమ్ న్యూస్):** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలో నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి దయతో ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్ డప్పు కిరణ్, నాయకులు బొమ్మ ప్రవీణ్, మహేష్, రాజు, రఘునాథ్, మధు, సుధాకర్,ప్రసాద్,మహేష్, తదితరులు పాల్గొన్నారు...

# మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల బాలికలు క్రీడల్లో ప్రతిభను చాటాలి

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య







**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని బుధవారం రోజున ఎం జె పి బాలికలు వివిధ క్రీడాంశాల్లో అత్యుత్తమ ప్రతిభను చాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలల అండర్ -17 బాలికల క్రీడా పోటీలను ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిభాయి పూలేల చిత్రపటాలకి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ క్రీడాజ్యోతిని వెలిగించి జిల్లాస్థాయి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలకు చెందిన క్రీడాకారిణులు మార్చ్ పాస్ట్ ను నిర్వహించారు. క్రీడాకారిణులతో క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని కలెక్టర్ ప్రావణ్య ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 18 పాఠశాలలకు చెందిన 600కు పైగా మంది విద్యార్థినులు పాల్గొనడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. కమలాపూర్ పాఠశాలలో మూడు రోజుల పాటు జిల్లా స్థాయి క్రీడా పోటీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తుండడం అభినందనీయమని తెలిపారు. వివిధ క్రీడాంశాలలో బాలికలు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. క్రీడల్లో బాలికలు క్రీడా స్ఫూర్తిని చాటాలని పేర్కొన్నారు. గత నెలలో ఎం జె పి బాలికల (కమలాపూర్) పాఠశాలలో హాస్టల్ నిద్ర చేసినప్పుడు విద్యార్థినులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం తాను గమనించానని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుతెచ్చుకున్న నిఖత్ జరీన్, దీప్తి జీవంజీలను బాలికలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ కు చెందిన దీప్తి జీవంజి పారా ఒలింపిక్స్ పోటీలో పతకం సాధించి దేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చారని అన్నారు. బాక్సింగ్ లో నిఖత్ జరీన్, అథ్లెటిక్స్లో దీప్తి జీవంజీ లను బాలికలు ఆదర్శంగా తీసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను చాటి దేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలన్నారు. నిఖత్ జరీన్ కు ప్రభుత్వం డీఎస్పీ ఉద్యోగం కల్పించిందన్నారు. ఎక్కువమంది బాలికలను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. స్పోర్ట్స్ కోటాలో విద్యలో అవకాశాలు పొందాలని, అదేవిధంగా ఉద్యోగాలు సాధించాలని అన్నారు. బాలికలు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు అలవడతాయని, క్రమశిక్షణ కలిగి ఉంటారన్నారు. క్రీడల్లో సాధించిన ప్రతిభ జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో విద్యార్థినులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలోనూ అత్యుత్తమంగా రాణించాలని కలెక్టర్ లావణ్య ఆకాంక్షించారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని అన్నారు. క్రీడల్లో ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వరంగల్ పాఠశాలకు చెందిన విద్యార్థినులు యోగాసనాలను అద్భుతంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. వర్ధన్నపేట, తిమ్మాపూర్, గాంధీనగర్ పాఠశాలల విద్యార్థినులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నారు ,ఈ కార్యక్రమంలో కమలాపూర్ తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ వెంకట ప్రసాద్, కమలాపూర్ పాఠశాల ప్రిన్సిపల్ సౌజన్య, ఇతర పాఠశాలల ప్రిన్సిపాల్స్ ఓదెల మల్లయ్య, తదితరులతో పాటు ఉపాధ్యాయులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు..

# శరవేగంగా పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్థా..

## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





**పెద్దపల్లి అక్టోబర్ 23 (ది క్రైమ్ న్యూస్):** ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామంలో నూతనంగా హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి 80 కోట్ల రూపాయలను మంజూరు చేయడంతో బ్రిజ్ నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులతో, గ్రామస్తులతో మరియు సంబంధింత అధికారులతో కలిసి స్థలాన్ని పర్యవేక్షించిన అనంతరం గుంపుల గ్రామంలో అప్రోచ్మెంట్ బ్రిజ్ రోడ్డు గుంపుల నుండి తనుగుల, విలాసాగరం మరియు జమ్మికుంట వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో కాంట్రాక్టర్లతో మరియు సంబంధిత శాఖ అధికారులతో స్థానిక ఎమ్మెల్యే కలిసి రోడ్డు ను పర్యవేక్షించి భూమి పూజ చేసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావుమాట్లాడుతూ. గుంపుల అప్రోచ్మెంట్ రోడ్డు బ్రిజ్ నిర్మాణం ద్వారా ఓదెల, శ్రీరాంపూర్ మండలాలకు ముఖ ద్వారం ఉండే రోడ్డు ధ్వంసం కావడం వల్ల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతుండటంతో దాన్ని దృష్టిలో ఉంచుకొని రోడ్డు పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని సంబంధిత కాంట్రాక్టర్ కూడా త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేస్తానని ఏఇసమక్షంలోనే చెప్పడం జరిగిందని ఓదెల,శ్రీరాంపూర్ మండలాల రైతులు,ప్రజలు తరుచూ జమ్మికుంట పట్టణానికి ప్రయాణం చేస్తారని వారు ఇబ్బందులు ఎదురుకుం టున్నారని. రూపునారాయణపేట, పోత్కపల్లి, విలసాగరం, కోరపెల్లి,జమ్మికుంట వరకు ఈ బ్రిజ్ నిర్మాణం జరుగుతే మార్కెట్ కి వెళ్ళడానికి రైతులకు, ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని .ప్రజల డిమాండ్ మేరకు ప్రభుత్వం నుండి మంజూరు చేపించడం జరిగిందని అదనంగా 20 నుండి 30 కోట్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. జిఓ నెంబర్ 801 ప్రభుత్వం నాన్ ప్లాన్ లో 80 కోట్ల రూపాయలతో మంజూరు ఇవ్వడం జరిగిందన్నారు ఈ బ్రిజ్ మంజూరు కోసం సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబుకి, ఆర్ ఎన్,బి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి ఓదెల మండల ప్రజల పక్షాన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేశారు. ముఖ్యంగా ప్రజలకు,రైతు సోదరులకు ఈ బ్రిజ్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని పెద్దపల్లి జిల్లాలోనే మానేరు ఒడ్డుకు ఉన్న మారుమూల గ్రామం మన రూపునారాయణపేట గ్రామ హై లెవల్ వంతెన నిర్మాణం జరిగితే మా గ్రామం కూడా సౌకర్యవంతమైన గ్రామంగా వేలువోదే అవకాశం ఉంటుంది కాబ్బటి ప్రభుత్వానికి ఈ సందర్బంగా ఎమ్మెల్యే గారు ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మేము ఓట్లేసి ఎమ్మెల్యేను గెలిపించుకున్నది ఇందుకేనా?

## డిప్యూటేషన్ పేరుతో స్కూల్ కి ఎగనామం పెట్టిన టీచర్ కృష్ణమోహన్. - టీచర్ ను సస్పెండ్ చేయాలని గ్రామస్థుల డిమాండ్.- పట్టించుకోని జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్. - గణిత బోధకుడు లేక వేరే పాఠశాలలకు తరలి వెళ్తున్న విద్యార్థులు.


**మహా ముత్తారం.(ది క్రైమ్ న్యూస్):** మంథని నియోజకవర్గంలో ఉన్నత విద్యావంతుడని,పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నారని, మారుమూల గ్రామాల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తారని, గతంలో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని గంపెడాశతో మిమ్మల్ని నియోజకవర్గం ప్రజలు ఎంఎల్ఏ ను గెలిపించుకుంటే మా పిల్లలకు చదువు దొరకదాయే!పాఠశాలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన చేయాల్సిన టీచర్ డిప్యూటేషన్ల పేరు మీద పాఠశాల కు ఎగనామం పెట్టి సర్కారు జీతం తీసుకుని పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా దర్జాగా ఎంచక్కా తిరుగుతున్నారని వారిని అదుపు చేయడంలో సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిదులు విఫలం అయ్యారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అతడో స్కూల్ అసిస్టెంట్ లెక్కల టీచర్ బడికి వెళ్ళి విద్యార్థులకు పాఠాలు చెప్పడం మర్చిపోయి డిప్యూటేషన్ పేరుతో స్కూల్ కి ఎగనామం పెట్టి ఎంచక్కా షాడో డిఇఓ గా వ్యవహరిస్తున్నారని, బడికి వెళ్ళి విద్యార్థులకు పాఠాలు చెప్పవలసిన బడి పంతులు ఆయన జీవితంలో ఏనాడూ కూడా విద్యార్థులకు పాఠాలు చెప్పలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొర్లకుంట ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.గ్రామస్థుల ఫిర్యాదు మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.ఇటీవల జూన్ 19 ,2024 తేది న గణితం స్కూల్ అసిస్టెంట్ విభాగంలో కుసుమ కృష్ణ మోహన్అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఈ పాఠశాల లో నియమితులయ్యారు.సదరు ఉపాధ్యాయుడు నాలుగు నెలల నుండి ఇప్పటి వరకు విద్యార్థులకు ఏరోజు కూడా గణితం బోధించలేదనివిద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.కుసుమ కృష్ణ మోహన్ గతంలో సెకండరి గ్రేడ్ టీచర్ గా ఇరువై సంవత్సరాల తన సర్వీసులో సక్రమంగాపాఠశాల కు వెళ్ళి విద్యార్థులకు పాఠాలు చెప్పలేదని, కొత్త జిల్లాల ఏర్పాటుతో భూపాలపల్లి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఉంటూ పాఠశాలకు వెళ్లి చదువు చెప్పకుండా డిఇఓ కార్యాలయంను అడ్డాగా చేసుకుని విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తూ పబ్బం గడుపుతూ కాలం వెళ్ల తీస్తున్నారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ వచ్చిన తరువాత అయిన పద్దతి మార్చుకుని విద్యార్థులకు విద్యా బోధన చేస్తారని ఆశపడితే భూపాలపల్లి డిఇఓ కార్యాలయంలో పని లేకపోయినా, ఎవరు పిలువకపోయిన, బడికి ఎగనామం పెట్టి డిఇఓ కార్యాలయంలో ఉంటున్నారని గ్రామ ప్రజలు ఆరోపించారు.గత నాలుగు నెలల కాలంలో కొర్లకుంట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల కు గణిత బోధన కుంటుపడి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేశాడని తమ గోడును వెల్లబోసుకున్నారు. పాఠాలు చెప్పాల్సిన టీచర్ కృష్ణ మోహన్ డిఇఓ కార్యాలయంకు వెళ్ళి అక్కడ డిఇఓ పనులు చేస్తూ షాడో డిఇఓ గా అవతారం ఎత్తారని ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయం పై జిల్లాలో ఉన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిఇఓ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన నిజాయితీ గా ఉండాల్సిన డిఇఓ రాజేందర్ కూడా విద్యార్థులకు అన్యాయం చేస్తూ కృష్ణ మోహన్ కు వంత పాడటం విశేషం అని వివిధ సంఘాల నాయకులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.ఈ విషయం పై మహాముత్తారం మండల విద్యాశాఖాధికారి సంజీవరెడ్డి ని గ్రామస్తులు మరియు వివిధ సంఘాల నాయకులు వివరణ కోరగా ఆయన కూడా సంఘాల నాయకుల నుండి రోజు ఫోన్ కాల్స్ వచ్చాయని, డిప్యూటేషన్ ఆర్డర్ కాపీ లేకపోతే ఈ నెలలో జీతం నిలిపివేస్తానని చెప్పడమే కాకుండా తేదీ 22-19-2024 రోజున డిఇఓ కార్యాలయం నుంచి ఆన్ డ్యూటీ సర్టిఫికెట్ (ఒక సంవత్సరం) వరకు తీసుకొచ్చారని తెలిపారు. ప్రభుత్వం ఈ నెల 16 తేదీ న ప్రొసీడింగ్స్ ఆఫ్ ది స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ హైదరాబాద్ నుండి డిప్యూటేషన్లు రద్దు చేయబడినవి అని స్పష్టంగా సర్కులర్ జారి చేయడం జరిగింది.అయినప్పటికి ఆన్ డ్యూటీ సర్టిఫికెట్ పేరుతో స్కూల్ కు రావడం లేదు. ఇప్పటికైనా కుసుమ కృష్ణ మోహన్ కొర్లకుంట ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థుల భవిష్యత్తు కోసం పేద పిల్లలకు నాణ్యమైన విద్య బోధన చేయాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.వెంటనే ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్పందించి సదరు స్కూల్ అసిస్టెంట్ కృష్ణ మోహన్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి: ఎస్సీ డీ డీ రవీందర్ రెడ్డి



**లక్షెట్టిపేట, అక్టోబర్ 23, (ది క్రైమ్ న్యూస్):** సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల చదువుల పట్ల వార్డెన్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా దళిత అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలతో పాటు బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అని విద్యార్థులను వాకబు చేశారు. అదే విధంగా ఎవరైనా జ్వరం, ఇతర అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులకు సమయానికి చికిత్స అందేలా చర్యలు తీసుకుంటున్నారా? అని వివరాలు రాబట్టారు. వసతి గృహాల్లో చెత్త చెదారం లేకుండా పరిశుభ్రతను పాటించాలన్నారు. కిచెన్, డైనింగ్ హాల్, ఇతర పరిసరాల ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వసతి గృహాల్లో పలు రిజిస్టర్స్ ను తనిఖీ చేశారు. ముఖ్యంగా వచ్చే ఏడాది పరీక్షలను దృష్టిలో పెట్టుకుని వసతి గృహా సంక్షేమాధికారులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఉత్తీర్ణత శాతం పెరిగేలా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో వారికి ఏమైనా సమస్యలున్నాయా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో డీ డీ వెంట వసతి గృహా సంక్షేమాధికారి కిషోర్, రాజు, సునీత, సిబ్బంది ఉన్నారు.

# జిఎం కమిటీ మెంబర్‌గా రామారావు ఎంపిక



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోగల అర్జీ-త్రీ ఏరియాలో ఐఎన్టియుసి యూనియన్ గెలుపొందడం జరిగింది. అందులో భాగంగా ఓసి -టులో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎల్లంకి రామారావు యూనియన్ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటు గెలుపులో కీలక పాత్ర పోషించడంజరిగినందున ఇటీవల యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ,వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో నియమించిన నూతన కమిటీలలో జి ఎం కమిటీ మెంబర్ గా రామారావును నియమించడం జరిగింది. వీరితోపాటు మిగతా కమిటీ సభ్యులను ఆర్ జి-త్రీ , ఏపీఎ జిఎం లు సుధాకర్ రావు, నాగేశ్వరరావు కు మరియు ఇతర అధికారులతో పరిచయం చేయడం జరిగింది. అనంతరం రామారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు ఆశీస్సులు, సహకారంతో సింగరేణి అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని, కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు తక్షణమే స్పందించి కార్మికుల కోసం పనిచేస్తామని తెలియజేస్తూ ఇట్టి నియామకానికి కృషిచేసిన రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, కనీస వేతనాల కమిటీ చైర్మన్, సెక్రటరీ జనరల్ ఐఎన్టీయూసీ జనక్ ప్రసాద్ కి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి కి, ధర్మపురి కి, అర్జీ త్రీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి కి, సహకరించిన వివిధ కమిటీ సభ్యులకు, ఐఎన్టియుసి నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉంది

## - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి క్రైమ్ న్యూస్):** విద్యారంగం పై రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన భవన నిర్మాణ కోసం కళాశాల ప్రిన్సిపాల్స్, కాంట్రాక్టర్లు, ఈ ఈ, ఏ ఈలతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు కళాశాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల కళాశాలకు కనీస వసతులు లేక గత 6 సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్నారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని బుధవారం రోజున సాయంత్రం కలశాలను సందర్శించడం జరిగిందని గతంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు కళాశాల అవసరాలను నా దృష్టికి తీసుకురావడంతో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి 2 కోట్ల రూపాయలతో బాలికల జూనియర్ కళాశాల నూతన గదులను మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్, ఈఈ, ఏ ఈ, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, పట్టణ కౌన్సిలర్లు, కాంట్రాక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాగిన మత్తులో హాస్పటల్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించిన యువకులపై కేసు నమోదు

**కాటారం, అక్టోబర్ 23.(ది క్రైమ్ న్యూస్):** కాటారం ఈనెల 20వ తేదీ ప్రభుత్వ దవాఖాన సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన నలుగురు యువకులపై కేసు నమోదు. వివరాల్లోకి వెళితే కాటారం గ్రామానికి చెందిన రామిల్ల కిరణ్, ఉప్పు సంతోష్, దుర్గారావు, రాజవర్ధాన్ ఈనెల 20వ తేదీ ఆదివారం రాత్రి సుమారు 9:30 గంటలకు నలుగురు వ్యక్తులు కలసి కాటారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని దగ్గు మందు కావాలని అడుగగా, హాస్పిటల్ సిబ్బంది దగ్గు మందు ఇచ్చిన కూడా అక్కడి నుండి వెళ్ళకుండా ఆ నలుగురు వ్యక్తులు తాగిన మత్తులో హాస్పిటల్ సిబ్బందితో పాటుగా డ్యూటీ డాక్టర్ అయిన మౌనిక ని కూడా అసభ్యంగా బూతు మాటలు తిట్టినారని పోలీసులు తెలిపారు.ఇట్టి సంఘటన పై 21.10.24 రోజున డాక్టర్ మౌనిక ఫిర్యాదు మేరకు అదే రోజు కాటారం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదుచేసి విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# బెండకాయలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..?
# ఖాళీ కడుపుతో ఇలా వాడితే బోలెడు లాభాలు..



బెండకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. దీంతో ఎన్నో రకాల వంటకాలు తయారుచేస్తాం. బెండకాయ ఫ్రై, బెండకాయ మసాలా, కర్రీ, చారు ఇలా ఎన్నో వంటకాలు. అయితే, రోజూ ఖాళీ కడుపుతో బెండకాయ నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. బెండాకాయను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మర్నాడు ఉదయం ఈ నీటిని తాగాలని చెబుతున్నారు. బెండకాయ నీటి కోసం ముందుగా లేత బెండకాయలను నాలుగు తీసుకుని శుభ్రంగా వాష్ చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని నిలువునా, అడ్డంగా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక బౌల్‌లో డ్రింకింగ్ వాటర్ పోసి అందులో కట్ చేసుకున్న బెండకాయ ముక్కలు వేయాలి. రాత్రంతా అవి నీటిలో బాగా నానిపోతాయి. ఆ మర్నాడు బెండకాయ నీటిని వడకట్టి నీటిని తాగండి. ఇక దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు.. బెండకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి కలిగి



ఉంటాయని చెప్పారు. ఇందులో విటమిన్ బి, సి, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఫెన్నెల్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. బెండకాయలో మాంగనీస్ ఉంటుంది. ఇది జీవక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు కీలకమైన ఖనిజం. బెండకాయలో కరిగే, కరగని ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది. ఇది శరీరం నుండి కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదిస్తుంది. జీర్ణక్రియను ఆలస్యం చేస్తుంది. బెండకాయలో విటమిన్ ఎ, సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది చర్మం వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో, మచ్చలు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫాస్పరస్ పుష్కలంగా లభిస్తాయి. ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నాయి. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ప్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం. కళ్లకు , ఎముకలకు బెండకాయ చాలా మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెండకాయ చాలా మంచిది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయ నానబెట్టిన నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో బెండకాయ సహాయపడుతుంది. బరువు తగ్గడానికి, రక్తపోటు నియంత్రణలో బెండకాయ సహాయపడుతుంది. బెండకాయను ఉడికించేటప్పుడు నూనె తక్కువ వాడితే ఆరోగ్యానికి మంచిది.

# ఆరు గంటల కంటే తక్కువగా నిద్రపోతున్నారా.. అయితే మీ బాడీ ఇక షెడ్డుకే, లేటెస్ట్ సర్వేలో షాకింగ్ నిజాలు

నిద్ర లేమి చాలా మందికి జీవితంలో ఒక భాగమైపోయింది. డిజిటల్ క్రియేటర్స్ అవార్డ్‌లో ఇటీవల జరిగిన ఇంటరాక్షన్ సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా మనిషి నిద్ర ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. చాలామంది తమ నిద్ర దినచర్యకు సంబంధించి క్రమశిక్షణతో లేరని నొక్కి చెప్పాడు. ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా లోకల్ సర్కిల్స్ నిర్వహించిన తాజా సర్వేలో గత రెండేళ్లలో, రోజుకు 7 గంటలు కూడా నిరంతరాయంగా నిద్రపోవడంలో అనేక మంది పౌరులు సమస్యలు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. సర్వే ప్రకారం, 61 శాతం మంది భారతీయులు గత 12 నెలల్లో రాత్రిపూట 6 గంటల కంటే తక్కువ నిరంతరాయంగా నిద్రపోగా, 38 శాతం మంది రాత్రిపూట 4 నుండి 6 గంటల నిరంతరాయ నిద్రను పొందుతున్నారు. వారిలో దాదాపు 23 శాతం మంది పౌరులు 4 గంటల వరకు నిద్రపోవడం లేదట. అయితే 50 శాతం మంది ప్రజలు రోజుకు 6 గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారట. సర్వేలో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఇంతకు ముందు నిర్వహించిన సర్వేలతో పోల్చినప్పుడు, ప్రతిరోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోయే భారతీయ పౌరుల శాతం 2022లో 50 శాతం నుండి 2023లో 55 శాతానికి పెరిగింది. 2024లో నిద్ర లేమి ఫిర్యాదులతో ప్రతివాదులు 61 శాతానికి నిరంతరంగా పెరుగుతున్నారని సర్వే పేర్కొంది. 72 శాతం మంది ప్రతివాదులు నిద్రలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించడం కోసం మేల్కొంటారని చెప్పారు. అంతరాయం లేని నిద్ర వెనుక మానసిక ఆరోగ్య సమస్యల నుండి శారీరక ఆరోగ్య సమస్యల వరకు ఉండవచ్చు. ఇక దాదాపు 72 శాతం మంది తమ నిద్రలో ఒకసారి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించారు. సర్వేలో దాదాపు 43 శాతం మంది వ్యక్తులు నిద్రపోవడానికి చాలా సమయం తీసుకుంటున్నారని, ఇక ఉదయాన్నే ఇంటి కార్యకలాపాలకు దూరంగా ఉంటారని చెప్పారు. -19 మహమ్మారి సమయంలో వారి నిద్ర నాణ్యత క్షీణించిందని సర్వేలో



పాల్గొన్న 26 శాతం మంది వ్యక్తులు గుర్తించారు. యోగ, ధ్యానం నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మంచి నిద్ర కోసం కొన్ని చిట్కాలు రోజూ నడవడం, గంటపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. ఆరోగ్యంగా తినండి లేదా తేలికపాటి రాత్రి భోజనం చేయండి. రాత్రి భోజనం, నిద్రవేళ మధ్య 3 గంటల గ్యాప్ ఉంచండి. నిద్రకు 3 గంటల ముందు టీ లేదా కాఫీకి దూరంగా ఉండండి. మంచి నిద్ర కోసం మీరు పుస్తకాన్ని చదవవచ్చు. ధ్యానం చేయవచ్చు

## ఈ సూపర్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం సొంతం



కాంతులీనే చర్మం కోసం పలువురు రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వాడుతూ ప్రయోగాలు చేస్తుంటారు. చర్మ సౌందర్యాన్ని సహజ సిద్ధంగా పెంపొందించి చర్మ నిగారింపులో కీలకంగా పనిచేసే ఆహార పదార్థాలను మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. యూఎస్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ 2020 పరిశోధనా కథనంలో ప్రస్తావించిన వివరాల ప్రకారం పోషకాహారానికి చర్మ ఆరోగ్యంతో సంబంధం ఉందని వెల్లడైంది. దెబ్బతిన్న చర్మాన్ని పోషకాహారం, మన ఆహారపు అలవాట్లతో చక్కదిద్దవచ్చని పోషకాహార నిపుణులతో పాటు డెర్మటాలజిస్టులూ చెబుతున్నారు. మీ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే ఐదు భారతీయ సూపర్ ఫుడ్స్‌ను ఎంచుకోవాలని ఎండీ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జుష్య భాటియా సరిన్ ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. నట్స్ నుంచి కూరగాయాలు, మసాలా దినుసులు, తృణధాన్యాల వంటివి వివిధ రెసిపీల్లో వాడితే చర్మ సంరక్షణ, చర్మ ఆరోగ్యం మెరుగవుతుందని చెబుతున్నారు. టమాటాలు చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేస్తాయని ఆమె చెబుతున్నారు. ఇందులో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఏజింగ్, యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి మేలు చేస్తాయి. టమాటా సూప్స్, టమాటా కర్రీ వంటి వండిన టమాటా డిష్‌లను అధికంగా తీసుకోవాలని ఇన్‌స్టాగ్రాం రీల్‌లో ఆమె వివరించారు. ఇంకా రెడ్ క్యారెట్స్, వాటర్ మెలన్స్, పపాయాల వంటివి కూడా చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు. ఇక చర్మ ఆరోగ్యానికి మేలు చేసే ఐదు ఆహార పదార్థాలను పరిశీలిస్తే..

## ఆలివ్ షాట్స్.. ఇప్పుడిదే సరికొత్త ట్రెండ్

షాట్స్ అంటే మద్యానికి సంబంధించిన గ్లాసులే గుర్తుకొస్తాయి. కానీ ఇప్పుడో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే ఆలివ్ ఆయిల్ షాట్స్! ఓ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనెను గుటుక్కున మింగేయడమే. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. సాక్షాత్తు కర్దాషిన్, జెన్నిఫర్ లోపెజ్ మద్దతిస్తున్న ట్రెండ్. జెన్నిఫర్‌కు ఆలివ్ ఆయిల్ మీద ఎంత నమ్మకం అంటే తన తరగని అందానికి రహస్యం బొటిక్స్, సర్జరీలు కాదు, ఆలివ్ ఆయిల్ సేవనమే అని చెబుతారు. నిజంగానే ఆలివ్ ఆయిల్‌తో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సంరక్షణకు దోహదం చేస్తాయట. గుండె నుంచి కాలేయం వరకు శరీరంలోని అన్ని అవయవాలకూ ఆలివ్ ఆయిల్ మేలు చేస్తుందనేది నిపుణుల మాట. భోజనానికీ భోజనానికీ మధ్య విరామంలో ఆలివ్ షాట్స్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. దీనికోసం ఎలాంటి రసాయనాలూ కలవని వర్జిన్ ఆలివ్ ఆయిల్‌ని రెండు చెంచాలు వాడాలి. అయితే, ఇలా చేయడం అందరి శరీరాలకు పడకపోవచ్చనీ, వైద్యులను సంప్రదించిన తర్వాతే ఆలివ్ షాట్స్ తీసుకోవాలనీ నిపుణులు సూచిస్తున్నారు.

## మౌత్‌వాష్ వాడటం మంచిదేనా.. నోటిలో పుండ్లు ఉంటే వాడొచ్చా ?



మౌత్‌వాష్‌ను ఒకప్పుడు విలాసంగా భావించేవారు. ఇప్పుడలా కాదు. నలుగురిలో మాట్లాడే టప్పుడు అసౌకర్యంగా ఉండకూడదన్నా, నోరు తాజాగా అనిపించాలన్నా.. మౌత్‌వాష్ వాడేస్తున్నారు. ఫ్లోరైడ్ జోడించిన మౌత్‌వాష్ వల్ల పళ్లకు బలమనీ, ఆల్కహాల్ కలవని మౌత్‌వాష్ వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయనీ, అలోవెరా లాంటి సహజ పదార్థాలు జోడించిన మౌత్‌వాష్ మరింత ప్రయోజనకరమని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బ్యాక్టీరియాను అరికట్టి, పంటి ఎనామిల్‌ను కాపాడటంలో ఫ్లోరైడ్ కలిగిన మౌత్‌వాష్‌లు సాయపడతాయి. హానికర సూక్ష్మక్రిములను అడ్డుకుని.. చిగుళ్లు గట్టిగా ఉండేలా, వాపులాంటి సమస్యలు రాకుండా చూసుకుంటాయి. పంటి మీద మరకల్ని పోగొట్టి, మెరిసేలా చేస్తాయి. శ్వాసలో దుర్వాసన హరించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. నోటిలో ఏర్పడే పుండ్లను తగ్గించడంలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. అయితే ఏ మౌత్‌వాష్ వాడాలి అనే విషయాన్ని దంతవైద్యుడిని సంప్రదించిన తర్వాతే నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

# అనాథ వృద్ధులను, వికలాంగులను ఆదరించాలి

-బాలవికాస ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** అనాధ వృద్ధులు,వికలాంగులను ప్రతి ఒక్కరు ఆదరించాలని బాలవికాస ప్రతినిధులు పి.సుజాత అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని బాల వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ భవనంలోని అనాధ వృద్ధులు, వికలాంగులకు నిత్యవసర వస్తువులు, బట్టలు, బెడ్ సీట్లు, పిల్లలకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాల వికాస ప్రతినిధి సుజాత మాట్లాడుతూ ఎంతోమంది అనాధ వృద్ధులకు అండగా ఉంటూ వారికి కొడుకులు, బిడ్డలు లేకుండా ఇబ్బంది పడే వారికి బాలవికాస అండగా ఉందన్నారు.ఎంతోమందికి సొంత పిల్లలు ఉండి కూడా పట్టించుకోకుండా ఉన్నారని, అలాంటి వారికి లేని అదృష్టం మా అందరికీ వచ్చిందన్నారు.బాలక్క అందరి కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో మంచిదన్నారు.బాలక్క సహకారంతో ఎంతోమంది ధర్మదాతల సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించి 100 మంది అనాధ వృద్ధులు,వికలాంగులకు నిత్యవసర సరుకులు వస్తువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.సహకరించిన దాతలకు బాలవికాస తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు వై.రమ,మెయిన్ కో-ఆర్డినేటర్ ఎం.రమ, జె. శైలజ, శోభారాణి,ఎం.సరిత,దాతలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, సొసైటీ డైరెక్టర్ జనార్దన్ రాజు, కాంగ్రెస్ నాయకులు పెద్ది ప్రవీణ్, పద్మ కిరాణం నిర్వాహకులు దొడ్డ సునీత, శ్రీనివాస్, నంగునూరు శశి కుమార్, ఆస్మా,రమేష్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు విధులపై అవగాహన అవసరం



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** పోలీసు శాఖ నిర్వహణ, సిబ్బంది విధులు,ఉపయోగించే వాహనాలు,ఆయుధాలు,సాంకేతిక పరికరాల గురించి ప్రజలకు అవగాహన ఉండాలని తొర్రూరు సిఐ జగదీష్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మ రణ వారోత్సవాలలో భాగంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఓపెన్‌హౌస్‌ను సిఐ ప్రారంభించారు. పోలీసులు వినియోగించే తుపాకులు, ఆయుధాలపై ఆయా పాఠశాలల విద్యార్థులకు వివరించారు. పోలీసు అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు చేసిన సేవలను గుర్తు చేశారు. ఓపెన్‌హౌస్ లాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొంది స్తాయని, పోలీసుశాఖపై అవగాహనపెంచేందుకు దోహదపడుతాయని చెప్పారు.వీధి నిర్వహణలో ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను కోల్పోయిన అమరుల త్యాగాలను గుర్తించుకుని విధి నిర్వహణలో ముందుకు సాగాలని సిబ్బందికి సూచించారు.శాంతి భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాంజీ నాయక్, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తిరుపతిరెడ్డి నియామకం



**తొర్రూరు, అక్టోబర్23, ( ది క్రైమ్ న్యూస్):** తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన హనుమాండ్ల తిరుపతిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. చర్లపాలెం గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గెలుపు కోసం కీలకంగా కృషి చేశారు. తిరుపతిరెడ్డి కి మార్కెట్ చైర్మన్ గా ఎంపికవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షంవ్యక్తం చేస్తున్నారు. వైస్ చైర్మన్‌గా దంతాలపల్లి మండలానికి చెందిన గుగులోత్ భట్టు నాయక్,సభ్యులుగా కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి, బానోతు గోపాల్, సొంటి రెడ్డి సంధ్యారాణి, తూల నరేందర్, కల్లేరు మల్లేశం, జాగిరి యాకసాయిలు, నెలకుర్తి వెంకటరెడ్డి, కొమ్ము వాసు, రేణిగుంట్ల విశ్వ ప్రసాద్, సామ రామ్మూర్తి లు నియమితులయ్యారు.

# వ్యాపారం

## మీ హెూమ్‌లోన్ ఈఎంఐని తగ్గించుకోవడానికి ఐదు మార్గాలు



రెపో రేటును స్థిరంగా ఉంచడం ద్వారా భారతీయ రిజర్వ్ బ్యాంక్ రుణగ్రహీతలకు ఊరటనిచ్చింది. చాలా మంది గృహ రుణ గ్రహీతలు లలో కొంత ఉపశమనం పొందుతారని ఆశించారు. ఆర్బీఐ మీ తగ్గించకపోయినా, మీరు ఈ 5 చిట్కాల సహాయంతో మీ వాయిదాలను తగ్గించుకోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా 7వ సారి రెపో రేటును 6.50 శాతం వద్ద స్థిరంగా ఉంచింది. బ్యాంకులు ఆర్‌బిఐ రెపో రేటు ఆధారంగా గృహ రుణాలు, కారు రుణాలు, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయి. హెూమ్ లోన్ తగ్గించడానికి చిట్కాలు: మీకు మంచి సిబిల్ స్కోర్ ఉంటే, మీరు మీ బ్యాంక్ నుండి గృహ రుణంపై తక్కువ వడ్డీ రేటును పొందవచ్చు. మీ సిబిల్ స్కోర్ కాలక్రమేణా మెరుగుపడుతున్నప్పటికీ, హెూమ్ లోన్‌పై వడ్డీని తగ్గించడానికి మీరు మీ బ్యాంక్‌తో చర్చలు జరపవచ్చు. మీ రుణంపై వడ్డీని తగ్గించడానికి తరచుగా బ్యాంక్ మేనేజర్‌కు తగినంత మార్జిన్ ఉంటుంది. గృహ రుణ ఈఎంఐలను తగ్గించడానికి ఒక మార్గం ఫ్లోటింగ్ వడ్డీ రేటుకు మారడం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన రెపో రేటును తగ్గించిన తర్వాత మీ కూడా తదనుగుణంగా తగ్గుతుంది. మీరు మీ నెలవారీ తగ్గించుకోవాలనుకుంటే, మీరు మీ లోన్ కాలపరిమితిని పొడిగించవచ్చు. ఇది మీ నెలవారీ హెూమ్ లోన్ తగ్గిస్తుంది. హెూమ్ లోన్ ఈఎంఐని తగ్గించడానికి మరొక మార్గం మీ లోన్‌ని మరొక బ్యాంకుకు పోర్ట్ చేయడం. ఇది మీ నెలవారీ ఈఎంఐని తగ్గించడంలో మీకు సహాయపడుతుంది. రుణాన్ని పోర్ట్ చేయడంపై, కొత్త బ్యాంక్ తరచుగా తన కస్టమర్లకు తక్కువ వడ్డీ రేట్లను అందిస్తుంది. మీ హెూమ్ లోన్ ఈఎంఐని తగ్గించుకోవడానికి మీరు ప్రతి సంవత్సరం ఒకటి నుండి రెండు అదనపు ఈఎంఐలను చెల్లించవచ్చు. దీని వల్ల రెండు ప్రయోజనాలు ఉన్నాయి. ఒకటి మీ లోన్ కాలపరిమితి తగ్గుతుంది. రెండవది మీ ఈఎంఐ కూడా తగ్గుతుంది.

## రికార్డ్ బద్దలు కొడుతున్న బంగారం, వెండి ధరలు



చైనా నుండి పెరుగుతున్న డిమాండ్ కారణంగా వెండి ప్రపంచంలోని అన్ని లోహాలకు రెక్కలొస్తున్నాయి.ఆదాయాన్ని ఆర్జించే శక్తి బంగారంలోనే కాదు వెండికి కూడా ఉందనే అభిప్రాయం కూడా వ్యక్తమైంది. శనివారం వెండిపై ఏకంగా రూ.1800 వరకు పెరిగి ప్రస్తుత ధర రూ.83,500లకు చేరుకుంది. ఏప్రిల్ నెలలో వెండి ధర దాదాపు 8 శాతం పెరిగింది అంటే దాదాపు రూ.6000 పెరిగింది. మరోవైపు, బంగారం గురించి మాట్లాడితే, ఫ్యూచర్స్ మార్కెట్‌లో ధరలు రూ.70 వేలకు చేరుకున్న తర్వాత కూడా, 4 శాతానికి పైగా పెరుగుదల కనిపించింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, చైనాలో మెరుగైన తయారీ గణాంకాల కారణంగా, వెండికి డిమాండ్ పెరిగింది. అదే సమయంలో, ఇతర మూల లోహాలకు డిమాండ్ పెరగడంతో, ధరలు పెరిగాయి. వెండి ధరలు ఏ స్థాయికి చేరుకున్నాయో తెలుసుకుందాం. రికార్డు స్థాయిలో వెండి ధరలు: దేశంలోని ఫ్యూచర్స్ మార్కెట్‌లో వెండి ధరలో భారీ పెరుగుదల కనిపించింది. ధరలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఎంసీఎక్స్ డేటా ప్రకారం.. రానున్న రోజుల్లో వెండి ధర మరింత పెరిగే అవకాశం ఉంది. ఎంత పెరిగింది గత వారం ఒక నెల గురించి మాట్లాడుకుంటే దాదాపు 8 శాతం వృద్ధి కనిపించింది. అంటే ఏప్రిల్ నెలలో వెండి ధర రూ.5,982 పెరిగింది. మరోవైపు, గత నెలలో వెండి ధర 9 శాతానికి పైగా పెరిగింది. అంటే ఒక నెలలో వెండి ధరలో రూ.6,892 పెరుగుదల కనిపించింది. గతేడాది చివరి ట్రేడింగ్ రోజున వెండి ధర రూ.75,500గా ఉంది. ఇందులో ఇప్పటి వరకు రూ.దాదాపు రూ.6000 వరకు పెరుగుదల కనిపించింది. అంటే ప్రస్తుత సంవత్సరంలో వెండి పెట్టుబడిదారులకు 7.32 శాతం ఆర్జించింది. రికార్డు స్థాయిలో బంగారం ధరలు ఇక బంగారం విషయానికొస్తే.. ఏప్రిల్‌లో తొలిసారిగా రూ.70 వేలు దాటింది. శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయానికి 10 గ్రాముల బంగారంపై 1300 వరకు ఎగబాకిందంటే ధర ఏ మేరకు పెరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. బంగారం ధర రూ.71,290కి చేరుకుంది. ఇక నిన్న మార్కెట్ ముగిసిన తర్వాత పది గ్రాముల బంగారం ధర రూ.70,636గా నమోదైంది. ఒక రోజు క్రితం బంగారం ధర పడిపోయి రూ.69,297 వద్ద ప్రారంభమైంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత కారణంగా బంగారం ధర పెరుగుదల కనిపిస్తోంది. రానున్న రోజుల్లో బంగారం ధర కూడా రూ.72 వేల స్థాయిని దాటే అవకాశం ఉంది. బంగారం ఎంత సంపాదించింది? ప్రస్తుత సంవత్సరంలో బంగారం వెండి కంటే ఎక్కువ సంపాదించింది. ఈ సమయంలో బంగారం ధరలో రూ.6673 పెరుగుదల కనిపించింది. అంటే ఇన్వెస్టర్లు బంగారంలో 10 శాతానికి పైగా పెరుగుదల కనిపించింది. గత నెల రోజులుగా మనం మాట్లాడుకుంటే, ఈ కాలంలో బంగారం ధర రూ.5,059 పెరిగింది. అంటే బంగారం పెట్టుబడిదారులకు 7.70 శాతం లాభాన్ని అందించింది. మరోవైపు, గత వారం లేదా ఏప్రిల్ నెలలో, బంగారం వెండి కంటే తక్కువ సంపాదించింది. ఏప్రిల్ నెలలో బంగారం ధర రూ.2,998 పెరిగింది. అంటే ఈ కాలంలో బంగారం పెట్టుబడిదారులకు 4.43 శాతం ఆదాయాన్ని ఇచ్చింది. చైనా తయారీ రంగం మెరుగుపడిందని హెచ్‌డిఎఫ్‌సి కమోడిటీ అండ్ కరెన్సీ హెడ్ అనూజ్ గుప్తా అన్నారు. దీంతో మూల లోహాల ధరల్లో పెరుగుదల కనిపిస్తోంది. స్పాట్ సిల్వర్‌లో కనిపించిన పెరుగుదల సిల్వర్ ఫ్యూచర్లలో అంతగా లేదు. మరోవైపు, రాగి, ఇతర మూల లోహాలలో కూడా పెరుగుదల కనిపిస్తోంది. రానున్న రోజుల్లో వెండికి ఎంత డిమాండ్ పెరిగితే, ధరలు అంతగా పెరిగే అవకాశం ఉంది. చైనా తయారీ రంగం వృద్ధి కారణంగా వెండికి పారిశ్రామిక డిమాండ్‌లో పెరుగుదల కనిపిస్తోంది.

## హెల్త్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ను ఎప్పుడెప్పుడు రిజెక్ట్ చేస్తారో తెలుసా?

ఈ రోజుల్లో హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి అవసరమే. కరోనా తర్వాత చాలా మంది ఆరోగ్య బీమాను తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తితే చికిత్సకు అయ్యే ఖర్చును లెక్కలోకి తీసుకుంటే.. ఆరోగ్య బీమా అవసరం. ఇది ఆసుపత్రి ఖర్చుల వల్ల మీరు ఆర్థికంగా చితికిపోకుండా చేస్తుంది. కుటుంబంలోని ఇద్దరు, ముగ్గురికి సాధారణ వైరల్ లేదా డెంగ్యూ సోకితే, ఆసుపత్రి బిల్లు 2-3 లక్షలు అవుతుంది. గుండె ఆపరేషన్, లేదా కిడ్నీ మార్పిడి అవసరమైతే ఖర్చు రూ.10 నుంచి 15 లక్షలకు చేరుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్య బీమా లేకపోతే, అప్పుల్లో కూరుకుపోవడం ఖాయం. ఒక్కోసారి ఆరోగ్య బీమా ఉన్నా.. మీరు దాని ప్రయోజనాన్ని పొందలేరు. ఎందుకంటే బీమా కంపెనీ క్లెయిమ్‌ను చెల్లించడానికి నిరాకరిస్తుంది. ఒక పాలసీదారుగా, మీరు దీనికి కారణాలను తెలుసుకోండి. కొన్ని కారణాల వల్ల ఆరోగ్య బీమా క్లెయిమ్‌ను కంపెనీ తిరస్కరించవచ్చు.

# పన్ను చెల్లింపు విధానంలో కీలక మార్పులు..


## పాత, కొత్త పన్ను విధానాల మధ్య ప్రధాన తేడాలివే..!




కొత్త ఆర్థిక సంవత్సరం 2024-25, ఏప్రిల్ 1న ప్రారంభమైనందున పన్ను చెల్లింపుదారులు పాత, కొత్త ఆదాయపు పన్ను విధానాల్లో మధ్య తేడాల గురించి తెలియక పన్ను చెల్లింపుదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ రెండు విధానాలపై వర్తించే ఆదాయపు పన్ను రేట్లు, స్లాబ్ గురించి తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా కొత్త ఆదాయపు పన్ను విధానం ఎఫ్‌వై 2023-24 నుండి డిఫాల్ట్ ఎంపికగా మారింది. పన్ను చెల్లింపుదారుల నుంచి వారి ప్రాధాన్య పన్ను విధానం గురించి చురుకైన నిర్ణయం అవసరం. ఈ నేపథ్యంలో కొత్త, పన్ను చెల్లింపు విధానానాల్లో ప్రధాన తేడాలను తెలుసుకుందాం. ప్రామాణిక తగ్గింపులు గతంలో పాత పన్ను విధానంలో మాత్రమే అందుబాటులో ఉన్న రూ. 50,000 స్టాండర్డ్ డిడక్షన్ ఇప్పుడు కొత్త పన్ను విధానంలో కూడా విస్తరించారు. ఇది పన్ను చెల్లింపుదారులు తమ జీతం ఆదాయం నుండి రూ. 50,000 స్టాండర్డ్ డిడక్షను క్లెయిమ్ చేసుకోవచ్చు. పన్ను రాయితీ పరిమితి కొత్త పన్ను విధానంలో రూ. 7 లక్షల వరకు ఆదాయంపై మొత్తం పన్ను రాయితీ ప్రవేశపెట్టారు. ఇది పాత పాలనలో మునుపటి రూ. 5 లక్షల థ్రెషోల్డ్ కంటే గణనీయంగా పెరిగింది. రూ. 7 లక్షల వరకు ఆదాయం ఉన్న వ్యక్తులు కొత్త పాలనలో ఎలాంటి పన్ను చెల్లించకుండా పూర్తిగా మినహాయింపు ఉంటుంది. పాత పన్ను విధానంలో మినహాయింపులు పాత పన్ను విధానంలో మినహాయింపులు అనుమతించబడతాయి పాత పన్ను విధానంలో, పన్ను చెల్లింపుదారులు తమ పన్ను బాధ్యతలను తగ్గించుకోవడానికి అనేక రకాల తగ్గింపులు, మినహాయింపులు, భత్యాలను ఉపయోగించుకోవచ్చు. సాధారణ పన్ను పొదుపు మార్గాలలో పీపీఎఫ్, యూఎల్ఐపీలు, ఈఎల్ఎస్ఎస్, జీవిత బీమా ప్రీమియంలు, ఈపీఎఫ్ విరాళాలు, గృహ రుణ వడ్డీ, స్టాండర్డ్ డిడక్షన్, ట్యూషన్ ఫీజులు, ఆరోగ్య బీమా ప్రీమియంలు, మరిన్నింటిలో పెట్టుబడులు ఉంటాయి. కొత్త పన్ను విధానంలో మినహా యింపులు కొత్త పన్ను విధానం ఎన్‌పీఎస్‌కు విరాళాలు, అద్దె నివాసాల కోసం ప్రామాణిక తగ్గింపులు, రవాణా భత్యాలు వంటి సాపేక్షంగా తక్కువ తగ్గింపులను అందిస్తుంది. కొత్త పన్ను విధానం జీవిత బీమా ద్వారా వచ్చే ఆదాయం, విద్య కోసం స్కాలర్షిప్లు, పదవీ విరమణపై లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, వ్యవసాయ ఆదాయం, అద్దె ఆదాయం, జీతంపై ప్రామాణిక తగ్గింపులతో సహా సాపేక్షంగా తక్కువ తగ్గింపులను అందిస్తుంది. అయితే కొత్త పన్ను విధానంలో లీవ్ ట్రావెల్ అలవెన్స్, ఇంటి అద్దె భత్యం, స్టాండర్డ్ డిడక్షన్, సెక్షన్ 80సీ, 80డీతో సహా పాత పన్ను విధానంలో లభించే అనేక తగ్గింపులు, మినహాయింపులు కొత్త పాలనలో కవర్ అవవు. సర్‌చార్జ్ రేటు రూ.5 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న అధిక నికర విలువ కలిగిన వ్యక్తులకు సర్‌చార్జ్ రేటు 37 శాతం నుంచి 25 శాతానికి తగ్గుతుంది. సర్‌చార్జ్ ఈ తగ్గింపు వారి ప్రభావవంతమైన పన్ను రేటును తగ్గిస్తుంది. ఈ ఆదాయ బ్రాకెట్లోని వ్యక్తులకు ఉపశమనం అందిస్తుంది. ఉత్తమమైన విధానం ఏంటి? పాత, కొత్త పన్ను విధానాల మధ్య ఎంపిక వ్యక్తిగత ప్రాధాన్యతలు, ఆర్థిక లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. కొత్త పాలనను ఎంచుకునే పన్ను చెల్లింపుదారులు పెట్టుబడులలో ఎక్కువ సౌలభ్యాన్ని పొందవచ్చు. ముఖ్యంగా లాక్-ఇన్ పీరియడ్లతో కూడిన సాధనాలను నివారించేందుకు ఇష్టపడతారు. అయితే ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ఒకరి ఆర్థిక పరిస్థితులు, లక్ష్యాలతో ఏ పాలన మెరుగ్గా సరిపోతుందో తెలుసుకోవడానికి ఆదాయపు పన్ను కాలిక్యులేటర్‌ను ఉపయోగించడం ఉత్తమం.

## సిబిల్ స్కోర్ విషయంలో అవన్నీ అపోహలే..! సిబిల్ స్కోర్ పెంచే సూపర్ టిప్స్ ఇవే..!

ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఖర్చుల నేపథ్యంలో లోన్లు తీసుకోవడం అనేది సర్వసాధారణమైపోయింది. ఈ నేపథ్యంలో బ్యాంకులు లోన్లు అందించడానికి సిబిల్ స్కోర్‌ను ప్రామాణికంగా తీసుకుంటాయి. దీంతో ప్రతి వ్యక్తి మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరచడం అనేది మొదటి బాధ్యతగా మారింది. రుణాలు తీసుకునే చరిత్రను నిర్మించడంతో మీ క్రెడిట్‌ను చక్కగా నిర్వహించడం ద్వారా మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపర్చుకోవచ్చు. క్రెడిట్ స్కోర్ అనేది సాధారణంగా 300 నుంచి 900 వరకు ఉండే మూడు అంకెల సంఖ్య, ఇది ఒక వ్యక్తికు సంబంధించిన క్రెడిట్ యోగ్యతను ప్రతిబింబిస్తుంది. ఇది మీకు రుణం ఇచ్చే ప్రమాదాన్ని అంచనా వేయడానికి రుణదాతలు ఉపయోగించే స్కోర్‌గా ఉంటుంది. అధిక స్కోర్ మెరుగైన క్రెడిట్ చరిత్రను సూచిస్తుంది. అలాగే మీ రుణ ఆమోదం, అనుకూలమైన వడ్డీ రేట్ల అవకాశాలను పెంచుతుంది. క్రెడిట్ స్కోర్‌పై అపోహలు మీ క్రెడిట్ స్కోర్‌ని నిర్ణయించడంలో చెల్లింపు చరిత్ర అత్యంత కీలకమైన అంశాలలో ఒకటి. మీరు క్రెడిట్ కార్డ్ బిల్లులు, లోన్ ఈఎంఐలు మరియు యుటిలిటీ బిల్లులతో సహా మీ బిల్లులను సకాలంలో చెల్లించారని నిర్ధారించుకోవాలి. మీ క్రెడిట్ పరిమితులకు సంబంధించి అధిక క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌లను నిర్వహించడం మీ క్రెడిట్ స్కోర్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.మీ స్కోర్‌ను తగ్గించే ఎర్రర్‌లు లేదా తప్పుల కోసం మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. క్రెడిట్ బ్యూరోతో మీరు కనుగొన్న ఏవైనా వ్యత్యాసాలను గమనించాలి. క్రెడిట్ కార్డులు, రుణాలు, తనఖాలు వంటి వివిధ రకాల క్రెడిట్‌ల మిశ్రమాన్ని కలిగి ఉండటం మీ క్రెడిట్ స్కోర్‌ను సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. అయితే మీ క్రెడిట్ మిశ్రమాన్ని వైవిధ్యపరచడానికి మీకు అవసరం లేని ఖాతాలను తెరవవద్దు. పాత క్రెడిట్ ఖాతాలను మూసివేయడం వల్ల మీ క్రెడిట్ చరిత్రను తగ్గించవచ్చు, ఇది మీ స్కోర్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేయవచ్చు. సుదీర్ఘ క్రెడిట్ చరిత్రను నిర్వహించడానికి మీరు వాటిని తరచుగా ఉపయోగించకపోయినా పాత ఖాతాలను తెరిచి ఉంచండి. కొత్త క్రెడిట్ కోసం తరచుగా దరఖాస్తు చేయడం వల్ల మీరు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని లేదా అధిక మొత్తంలో ఉన్నారని రుణదాతలకు సూచించవచ్చు. మీకు అవసరమైనప్పుడు మాత్రమే క్రెడిట్ కోసం దరఖాస్తు చేసుకోండి. చెల్లించాల్సిన పూర్తి మొత్తం కంటే తక్కువ రుణాలను సెటిల్ చేయడం ఇప్పటికీ మీ క్రెడిట్ నివేదికలో చూపుతుంది. తద్వారా మీ క్రెడిట్ స్కోర్‌పై




ప్రతికూల ప్రభావం చూపవచ్చు. సాధ్యమైనప్పుడల్లా అప్పులు పూర్తిగా చెల్లించాలని లక్ష్యంగా పెట్టుకోండి. క్రెడిట్ స్కోర్ మెరుగుదలకు చిట్కాలు క్రెడిట్ కార్డ్ ఖాతాలను మూసివేయడం వల్ల మీ క్రెడిట్ స్కోర్‌కు హాని కలిగించవచ్చు. మీ అందుబాటులో ఉన్న క్రెడిట్‌ని తగ్గించడంతో పాటు క్రెడిట్ చరిత్రను తగ్గిస్తుంది. ఈ రెండూ మీ స్కోర్‌ను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. మీరు మీ క్రెడిట్ నివేదిక లేదా స్కోర్‌ని తనిఖీ చేసినప్పుడు అది సెన్సిటివ్ విచారణగా పరిగణిస్తారు. అది మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం చూపదు. అయితే రుణదాతల నుండి కఠినమైన విచారణలు మీ స్కోర్‌ను కొద్దిగా తగ్గించగలవు. మీ క్రెడిట్ కార్డ్‌పై బ్యాలెన్స్‌ని కలిగి ఉండటం వల్ల మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపడదు. ఇది అధిక వడ్డీ ఛార్జీలకు దారి తీస్తుంది. మీ క్రెడిట్ వినియోగ నిష్పత్తిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. మీ ఆదాయం నేరుగా మీ క్రెడిట్ స్కోర్ లెక్కింపులో చేర్చరు. అయితే కొన్ని రకాల రుణాల కోసం మీ క్రెడిట్ యోగ్యతను అంచనా వేసేటప్పుడు రుణదాతలు మీ ఆదాయాన్ని పరిగణించవచ్చు.

## ఇకపై అమెజాన్‌లో తక్కువ ధరకే వస్తువులు..

# అందుబాటులోకి కొత్త సేవలు..




ఈ-కామర్స్ రంగంలో తనదైన ముద్ర వేసింది ప్రముఖ సంస్థ అమెజాన్. ఎక్కడో అమెరికాలో మొదలైన ఈ సంస్థ నేడు ప్రపంచమంతా విస్తరించింది అంటేనే అమెజాన్ క్రేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉంటే వినియోగదారులకు ఎప్పటికప్పుడు మంచి మంచి ఆఫర్లను ప్రకటిస్తూ యూజర్లను ఆకట్టుకునే అమెజాన్ తాజాగా మరో కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టింది. తక్కువ ధరలో వస్తువుల కోసం కొత్త సేవలను ప్రారంభించింది. ఆన్‌లైన్‌లో తక్కువ ధరకు వస్తువులు లభించే మీషో, షాప్సీ గుర్తొస్తాయి. అయితే ప్రస్తుతం అమెజాన్ కూడా ఇలాంటి సేవలనే అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగానే బజార్ పేరుతో కొత్త సేవలను ప్రారంభించింది. ఇప్పటికే ఈ యాప్ సైతం అందుబాటులోకి వచ్చింది. రూ. 600లోపు విలువ కలిగిన దుస్తులు, వాచ్‌లు, ఫుట్‌వేర్‌ను అందించడమే లక్ష్యంగా కొత్త వ్యాపార విభాగాన్ని ప్రారంభించినట్లు అమెజాన్ తెలిపింది. ఇందులో తక్కువ ధరకే అన్ని రకాల వస్తువులు లభిస్తాయి. చీరలు, కుర్తాలు, షర్టులు, టీషర్టులు, చిన్నపిల్లల దుస్తులు, బెడ్‌షీట్లు, డోర్ కర్టెన్స్, హ్యాండ్ బ్యాగులు వంటి అనేక రకాల వస్తువులను ఇందులో అందుబాటులో ఉంచుతారు. దేశం నలుమూలలా ఉన్న మానుఫాక్చరింగ్ హబ్స్ నుంచి సెల్లర్లు తమ ఉత్పత్తులను ఈ బజార్ వేదికగా విక్రయిస్తారు. అందుకే ఇందులో ధర తక్కువగా ఉండనుంది. అలాగే సెల్లర్ల నుంచి ఎలాంటి ఫీజూ వసూలు చేయడం లేదు. అయితే ఈ వస్తువుల డెలివరీకి మాత్రం 4 నుంచి 5 రజులు పడుతాయిని కంపెనీ తెలిపింది. సాధారణంగా అమెజాన్‌లో అయితే ఆర్డర్ చేసిన రెండు రోజుల్లోనే వస్తువులు డెలివరీ అవుతాయనే విషయం తెలిసిందే. షాప్సీ, మీషో వంటి ఈ కామర్స్ సంస్థలకు పోటీనిచ్చేందుకు అమెజాన్ ఈ సేవలను ప్రారంభించింది. మరి అమెజాన్ బజార్ ఏ మేర సక్సెస్ అవుతుందో చూడాలి.

## పేటీఎం ద్వారా ఫాస్టాగ్ రీచార్జ్ సాధ్యమేనా..? ఈ టిప్స్ పాటిస్తే చాలంటున్న నిపుణులు

ఫాస్ట్‌ట్యాగ్ అంటే టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా టోల్ ట్యాక్స్ చెల్లించేందుకు వీలు కల్పిస్తుంది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ ద్వారా టోల్ చెల్లింపును తీసుకుంటుంది. నాలుగు చక్రాల వాహనాలు టోల్ బూత్‌ను దాటినప్పుడు వాటి విండ్‌స్క్రీన్‌పై ఉంచిన ఫాస్ట్‌ట్యాగ్ స్టిక్కర్ ద్వారా ఆటోమేటిక్‌గా టోల్‌ను తగ్గించవచ్చు. ఫాస్ట్‌ట్యాగ్ లేని వ్యక్తులు ఫిబ్రవరి 16, 2021 నుంచి జాతీయ రహదారులపై ఉన్న ప్లాజాల ద్వారా డబుల్ ట్యాక్స్ చెల్లించడం ద్వారా జరిమానా విధిస్తారు. హైవేల్లోని అన్ని టోల్ ప్లాజాల వెలుపల ఉన్న కియోస్కల వద్ద ఎవరైనా తమ ఫాస్ట్‌ట్యాగ్‌లను రీఛార్జ్ చేసుకోవచ్చు. ఇప్పుడు ఎక్కువ మంది వ్యక్తులు ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా లేదా పేటీఎం వంటి సేవల్లో ఈ-వాలెట్ల ద్వారా రీఛార్జ్ చేస్తున్నారు. పేటీఎంలో రీచార్జ్ ఇలా మీ పేటీఎం ఖాతాకు లాగిన్ అవ్వాలి. 'రీఛార్జ్ బిల్ చెల్లింపులు' ఎంపికను ఎంచుకోవాలి. 'ట్రాన్సిట్' విభాగానికి క్రిందికి స్క్రోల్ చేయాలి. 'ఫాస్ట్‌ట్యాగ్ రీఛార్జ్' ఎంపికను ఎంచుకోవాలి. ఎంపికల జాబితా నుండి ఫాస్టాగ్ జారీచేసే బ్యాంకును ఎంచుకోవాలి. మీ వాహనం నంబర్‌ని అందించి, 'ప్రొసీడ్'పై క్లిక్ చేయాలి. రీఛార్జ్ మొత్తాన్ని నమోదు చేసి, 'ప్రొసీడ్' క్లిక్ చేయాలి. అనంతరం చెల్లింపు ఎంపికను ఎంచుకుంటే అది పేటీఎం వాలెట్ బ్యాలెన్స్, యూపీఐ, నెట్ బ్యాంకింగ్ లేదా డెబిట్/క్రెడిట్ ద్వారా కావచ్చు. చెల్లింపు పూర్తయ్యాక మీరు చేసిన చెల్లింపు గురించి నోటిఫికేషన్ పొందుతారు. మార్చి 26న పేటీఎం తన యాప్ ద్వారా నేరుగా ఫాస్ట్‌ట్యాగ్ రీఛార్జ్‌లను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఫాస్టాగ్‌ను పేటీఎం వాలెట్‌కి లింక్ చేసినప్పుడు వినియోగదారు ప్రత్యేకంగా ఫాస్టాగ్‌కను రీఛార్జ్ చేయడానికి కాకుండా వారి పేటీఎం వాలెట్‌లో బ్యాలెన్స్‌ను నిర్వహించాలి. ఇది అంతర్రాష్ట్ర ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. అలగే వారి ఫాస్ట్‌ట్యాగ్ బ్యాలెన్స్‌ను ట్రాక్ చేయడంలో ఒక అవాంతరం నుండి తప్పించుకుంటుంది. పేటీఎంలో ఫాస్టాగ్ కొనుగోలు ఇలా ఫాస్టాగ్ ఖాతా తెరిచి బై హెచ్‌డీఎఫ్‌సీ ఫాస్టాగ్ అని సెర్చ్ చేసి ఎంచుకోవాలి కస్టమర్, వాహన వివరాలను పూరించాలి. చెల్లింపు చేసి, మీ ఇంటి చిరునామాకు హెచ్‌డీఎఫ్‌సీకు ఫాస్ట్‌ట్యాగ్‌ని డెలివరీ అవుతుంది. ఎన్‌హెచ్‌ఏఐ పేటీఎం ఫాస్ట్‌ట్యాగ్ వినియోగదారులకు మార్చి 15లోపు కొత్త ఫాస్ట్‌ట్యాగ్‌ని మరొక బ్యాంక్ నుంచి పొందాలని సూచించింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆంక్షలు విధించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఎన్‌హెచ్‌ఏఐ ఒక వాహనం, ఒక ఫాస్ట్‌ట్యాగ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. బహుళ వాహనాలకు ఒకే ఫాస్ట్‌ట్యాగ్‌ని ఉపయోగించలేరు లేదా ఒక వాహనానికి బహుళ ఫాస్ట్‌ట్యాగ్‌లను లింక్ చేయలేరు. అందువల్ల కేవైసీ ద్వారా ఫాస్ట్‌ట్యాగ్‌ని ధ్రువీకరించాల్సి ఉంటుంది.






# ప్రభాస్ బర్త్‌డే గిఫ్ట్


## రాజాసాబ్ స్పెషల్ మోషన్ పిక్చర్ విడుదల

ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్' మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా విడుదలకు సిద్ధం అవుతోంది. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా టీమ్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. స్పెషల్ వీడియోతో మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. అందులో ప్రభాస్ సింహాసనం మీద ఓ చేతిలో సిగార్‌తో రాజు లుక్‌లో కనిపించి అభిమానుల్లో జోష్ నింపారు. హారర్, కామెడీ నేపథ్యంతో ఈ సినిమా రూపొందుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్టు అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎంతోకాలంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ పుట్టినరోజు నుంచి తరచుగా అప్‌డేట్స్ ఉంటాయని ఇటీవల నిర్మాత చెప్పారు. అందరినీ రాజాసాబ్ ప్రపంచంలోకి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవల ప్రభాస్ లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేయగా అది క్షణాల్లో వైరలైంది. అందులో గళ్ల చొక్కా, కళ్లద్దాలు పెట్టుకుని స్టైల్‌గా నడుస్తూ కనిపించారు ప్రభాస్. ఆ అంచనాలకు తగ్గట్లే తాజాగా విడుదలైన వీడియో ఆకట్టుకుంటోంది. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 10న విడుదల కానుంది.

# పుష్ప-2లో శ్రద్ధకపూర్‌తో ఐటమ్ సాంగ్ ?

టాలీవుడ్ స్టార్ దర్శకుడు సుకుమార్ సినిమాలలో స్పెషల్ సాంగ్‌లు ఎంత ఫేమస్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తన మొదటి సినిమా ఆర్యలో మొదలైన ఈ సెంటిమెంట్ నాన్నకు ప్రేమతో సినిమాలో తప్ప ప్రతి సినిమాలో కొనసాగుతుంది. అ అంటే అమలాపురం, 36-24-36, రింగ రింగా, డియాలో డియాలా, జిగేల్ రాణి, లండన్ బాబు, ఊ అంటావా మావ.. సాంగ్‌లతో ప్రేక్షకులకు అలరించాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం పుష్ప ది రూల్ ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది. రష్మిక మందాన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో బాలీవుడ్ భామ శ్రద్ధ కపూర్ ఐటం సాంగ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. ఇటీవలే స్త్రీ 2 సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుంది ఈ భామ. అయితే పుష్పకి ఉన్న క్రేజ్‌కి శ్రద్ధ కపూర్ అయితేనే సరిగ్గా సరిపోతుందని అందుకనే స్త్రీ భామను ఇందులో తీసుకుబోతున్నట్లు సమాచారం.








# నాకు ప్రేమించే సమయం లేదు

## నటి సునయన మనోగతం వెల్లడి


తనకు ఇతరులను ప్రేమించే సమయం లేదని, ఇప్పటి వరకు సినిమానే ప్రేమిస్తున్నానని హీరోయిన్ సునయన స్పష్టం చేసింది. 'రెజీనా' సినిమా తర్వాత 'రాకెట్ డ్రైవర్' సినిమాలో నటించిన సునైన ఆ చిత్ర ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొని తనకు ఎదురైన ఓ ప్రశ్నకు సునైనా ఘాటుగా సమాధానమిచ్చారు. 'నేను ఎల్లవేళలా సినిమాను మాత్రమే ప్రేమిస్తున్నానని, ఎవరిపైనా ప్రేమ లేదు. నాకు ఖాళీ దొరికిన సమయాల్లో వెబ్ సిస్‌లు చూడటం ఎంటర్‌టైన్మెంట్‌గా పెట్టుకున్నానని దీంతో అనేక విషయాలను నేర్చుకుంటున్నా' అని అన్నారు. కాగా, ఆమధ్య సునయన ఓ వేలుకు డైమండ్ రింగు పట్టుకుని 'లాక్' అనే క్యాప్షన్‌తో ఓ ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో సోషల్ మీడియాలో సునైన ఓ దుబాయ్ యూట ట్యూబర్‌ను పెళ్లి చేసుకోబోతుందంటూ విస్తృతంగా ప్రచారం జరిగింది. ఈ ప్రచారానికి సునైన ఫుల్‌స్టాప్ పెట్టారు. 2005లో కుమార్ వర్సెస్ కుమారి అనే తెలుగు సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ అచ్చ తెలుగు అందం ఆ తర్వాత ఇక్కడ రెండు,మూడు తెలుగు చిత్రాలు చేసిన సరైన గుర్తింపు దక్కక తమిళంలో పేరు తెచ్చుకుంది. ఆపై అడపదడపా తెలుగు సినిమాలు, వెబ్ సిరీస్‌లలో నటిస్తోంది. చివరగా తెలుగులో శ్రీ విష్ణు హీరోగా వచ్చిన రాజ రాజ చోర అనే తెలుగు చిత్రం, నాని మీట్ క్యూట్, చదరంగం వెబ్ సిరీస్‌లలోనూ నటించింది. రెండు నెలల క్రితం రెజీనా అనే తమిళ చిత్రం, ఇన్ స్పెక్టర్ రిషి సిరీస్‌లతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.



# వరుస విజయాలతో అగ్రభాగాన ప్రభాస్

## బర్త్‌డే సందర్భంగా ప్రముఖుల విషెస్

ప్రస్తుతం దేశమంతా సగర్వంగా పేరు చెప్పుకుంటున్న నటుడు మన రెబల్ స్టార్ ప్రభాస్. వరుసగా విజయవంతమైన చిత్రాలను చేస్తూ రోజురోజుకు తన స్థాయిని మరింతగా పెంచుకుంటూ పోతున్నాడు. అక్టోబర్ 23న ప్రభాస్ జన్మదినం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఆయన అభిమానులు అంబరాన్నంటేలా బర్త్‌డే సెలబ్రేషన్స్ నిర్వహిస్తున్నారు. అదేవిధంగా సేవాగుణం, మానవత్వంలోనూ తనకు మరొకరు సాటి రాని విధంగా పేరు దక్కించుకుంటు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. బాహుబలి విజయంతో కెరీర్‌లో ఉన్నత స్థాయికి చేరుకున్న ప్రభాస్ దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటుడిగా ఎదిగాడు. హీరోగా అంతకముందు నుంచి ఉన్నప్పటికీ, ప్రభాస్‌ను స్టార్ చేసి ప్రపంచ స్థాయిలో నిలబెట్టింది బాహుబలి చిత్రం.అవడానికి టాలీవుడ్ నటుడు అయినా బాలీవుడ్ ఖాన్ లను మించిన క్రేజ్ ఇప్పుడతని సొంతం. గత పదేళ్ల కాలంలో ప్రభాస్ నేమ్ ఫేమ్ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతూ వస్తోంది. పాన్ ఇండియా వైడ్ నటుడిగా ఎంతో క్రేజ్ సంపాదించుకోవడంతో పాటు వ్యకిగతంగా ఆస్తుల విలువ కూడా బాగా పెరిగింది. లగర్జీయస్ లైఫ్ స్టయిల్‌తో పాటు ఖరీదైన ఇళ్లు మరియు కార్ల వరకు, ప్రభాస్ నెట్ వర్త్ ఇప్పుడు టాక్ ఆఫ్ టాలీవుడ్‌గా మారడమే గాక ఫోర్బ్స్ ఇండియాసెలబ్రిటీల జాబితాలో ప్రభాస్ ప్లేస్ సంపాదించుకోవడం విశేషం.



# కథా ప్రాధాన్యం ఉన్న సినిమాలకే ఓటు

## మనసులో మాట చెప్పిన నిత్యామీనన్

ఆకర్షించే అందం, ఆకట్టుకొనే అభినయం మెండుగా, నిండుగా కలిగిన సుందరీ మణులు చాలా అరుదుగా ఉంటారు. అలాంటివారి జాబితాలో ఎప్పుడూ ఉండే ఒక పేరు నిత్యామీనన్ . మలయాళీ అయినప్పటికీ.. తెలుగు నేర్చుకొని మరీ, తన పాత్రకు తనే డబ్బింగ్ చెప్పుకొనే స్థాయికి ఎదిగింది ఆమె. ఎలాంటి పాత్రనైనా అవలీలగా పోషించి మెప్పించగలిగే టాలెంట్ ఆమె సొంతం. ముందు నుంచీ గ్లామర్ పాత్రలపై ఎలాంటి ఆసక్తి చూపకుండా.. కేవలం తన అభినయానికే మొదటి ప్రాధాన్యతనిచ్చిన ఆ బ్యూటీ తెలుగులో ఎన్నో మెమరబుల్ మూవీస్‌లో నటించి ప్రేక్షకుల ఆరాధ్య కథానాయిక అయింది. అయితే ఇటీవల ఆమె ధనుష్ హీరోగా నటించిన 'తిరుచిత్రాంబళం' అనే తమిళ సినిమాకి జాతీయ అవార్డు పొందారు. కాగా ఈ విషయంపై విమర్శలు నెలకొన్నాయి. అవార్డులు ప్రకటించి చాలా రోజులే అవుతున్న ఇంకా కొందరు ఆమెపై విమర్శలు చేస్తూనే ఉన్నారట. ఒకవైపు కమర్షియల్ సినిమాలు చేస్తూనే.. కథలకు ప్రాధాన్యం ఉన్న సినిమాల్లో నటిస్తూ.. నిత్య సౌత్ ఇండస్ట్రీలోనే ఒక ఐకానిక్ హీరోయిన్ గా నిలిచారు. ఇటీవల ఆమె 'తిరుచిత్రాంబళం' తమిళ చిత్రానికి ఉత్తమ జాతీయ నటిగా అవార్డు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఒక కమర్షియల్ సినిమాలో నటించిన హీరోయిన్ కి జాతీయ అవార్డు ఇవ్వడం ఏంటని పలు విమర్శలు గుప్పుమన్నాయి. అయితే ఇప్పటికి ఆ విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయట. దీనిపై నిత్యా మీనన్ క్లారిటీ ఇస్తూ.. 'నేను జాతీయ అవార్డుల జ్యూరీని కలిశానన్నారు. వారు కేవలం నా తిరుచిత్రాంబళం చిత్రానికే కాకుండా నాలో ఉన్న కళాకారిణిని, నా కెరీర్‌ను చూసి ఈ వార్డు ఇచ్చారని. అందుకే ఈ అవార్డును చాలా గొప్పగా భావిస్తాను' అని చెప్పొకొచ్చారు. ఇక తన లుక్స్ విషయంలోనూ తరచుగా విమర్శలతో స్ట్రెస్‌ని ఎదురుకుంటానని అన్నారు. నాకు ఎలా ఉండాలనిపిస్తే ఆలా ఉంటా, కొన్ని మూవీస్‌లో నన్ను ఇలాగే ఉండాలంటూ ఫోర్స్ చేశారు.. కానీ నేను వాటికి లొంగలేదన్నారు. నా వెయిట్ గురించి కామెంట్ చేసే వాళ్ళు ఎక్కువ, మనస్ఫూర్తిగా కాంప్లిమెంట్స్ ఇచ్చేవారు తక్కువ అని తెలిపింది. అయితే సినిమాలో నా క్యారెక్టర్ ఫిట్ అయినట్లు అనిపిస్తేనే ఏదైనా ప్రాజెక్ట్‌కి ఓకే చెప్తానన్నారు. సినిమా రిజల్ట్స్ గురించి తాను ఆలోచించన్నారు. ఇక స్టోరీ అర్థం కాకపోతే ఎలాంటి సినిమాకైనా నో చెప్తానంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com